
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 30, జూన్ 2025 | 16 పేజీలు



## భవిష్యత్తులో కూడా భక్తులకు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక నిర్ణయాలు

యాదగిరిగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఆదివారం కార్య నిర్వాహణాధికారి ఎస్. వెంకట్రావు ప్రధాన కార్యాలయం లో ఉన్నత అధికారులతో

9వ పేజీలో..

## వివాహిత జంట ఆత్మహత్య





బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త

తమ కుటుంబ సభ్యులు తమపై అనుమానాలు వ్యక్తం చేయడం వల్ల మనస్థాపానికి గురై ఓ వివాహిత జంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని రాగాల రిసార్ట్స్ లో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన

2 లో..

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. ఇంకెప్పుడు?



### పైలెట్ గ్రామాలకే పరిమితమైన భరోసా నిధులు

- ఆశల పల్లకిలో లబ్దిదారులు
- ఆరు మాసాలుగా లబ్దిదారుల జాబితాకే పరిమితం
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న లబ్దిదారులు

ప్రభాతవార్త - భువనగిరి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి పచ్చజెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ ఆరు మాసాలు గడిచిపోతున్నా లబ్దిదారుల ఎంపికకే పరిమితమైంది. ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం

2 లో..

## పోరుకు బీసీ సంఘాలు.. సన్నద్ధం

### 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్




2 లో..

- రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఎన్నికలు జరగనివ్వం
- 10 బీసీ కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం
- ఆమోదించిన బిల్లును అమలు చేయాలి
- స్థానిక పోరులో సత్తా చాటేందుకు సమాయత్తమవుతున్న బీసీలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెల కొంది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. నెల రోజుల్లో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి. పలువురు రాజకీయ నాయకులు కలిసినచోట రిజర్వేషన్ల గురించి చర్చించుకోవడం జరుగుతుంది. సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు రిజర్వేషన్లు నిర్ణయించే అంశంపై గత నాలుగైదు రోజులుగా రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి.

# పోరుకు బీసీ సంఘాలు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి..)


ఒకవైపు స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో బీసీ సంఘాలు మాత్రం 42!! రిజర్వేషన్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో అమలు చేసి తీరాల్సిందేనని పట్టుపడుతున్నాయి. అమలు చేయకపోతే ఎన్నికలను జరగనివ్వమని తమ సత్తా ఏమిటో చూపిస్తామని అంటున్నారు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు అమలు సాధ్యపడుతుందా అనేది సందేహంగా మారింది. ఈ క్రమంలోనే బీసీ సంఘాలు మాత్రం 42!! రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో స్థానిక సమరంలో బీసీలు ఐక్యత రాగాన్ని ప్రదర్శించి రాజకీయ పక్షాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 50!! పైబడుకు ఉన్న సంగతి తెలిసిందే. ఎంతోకాలంగా రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళనలు చేపట్టారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలను నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి కూడా తెచ్చారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వము బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించింది. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. కానీ స్థానిక సంస్థల్లో అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంఘాలు అంటున్నాయి. ఈనెల 28న హైదరాబాదులో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించడంతోపాటు ఎన్నికలను జరగనివ్వమని 90 బీసీ కుల సంఘాలు తీర్మానించాయి. ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏర్పాటు చేయాలని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ల బిల్లుకు ఒకే చెప్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు. రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. అఖిలపక్ష బృందాన్ని వెంటనే ఢిల్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. బిల్లును రాష్ట్రపతికి పంపడంతో పాటు ఒకే అయ్యేవిధంగా చూడాలంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో పూర్తిస్థాయి బాధ్యత వహించాలంటున్నారు. బీసీల ఓట్లతోనే ఎన్నికల్లో గెలుపొంది రాజకీయ పదవులను పొందుతున్నారని బీసీ సంఘాల నేతలు అంటున్నారు. తాము కూడా రాజకీయంగా ఎదగాలని పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని ఈ నేపథ్యంలో చేసిన పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు బిల్లు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో కేంద్రం నుండి కూడా అనుమతి వచ్చేలా చూడాలంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. పురపాలక సంఘాల విషయానికొస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 141 కౌన్సిలర్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు 171 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు104 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. జరగబోయే ఎన్నికల్లో ఆయా స్థానాల్లో తమకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారము పోటీ చేసి తమ సత్తాను చాటుకునేందుకు బీసీ సంఘాలు నిర్ణయించాయి. రిజర్వేషన్లు అమలు ప్రభుత్వానికి సవాల్ గా మారింది. అమలు చేయకపోతే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.

శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కూడా చేపట్టారు. రెండు మాసాలు గడిచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించలేదు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కొంతమేరకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో 50!! పైబడుకు కలిగిన బీసీ జనాభా కు సంబంధించి రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రయోజనం ఉండదు. వారంతా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే అవకాశం ఉంటుంది.



# వివాహితుల జంట ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి..)





వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన బంధబాల బాల సుధాకర్ (39), పసాల సుష్మిల (35) ఇరువురి కుటుంబాలు హైదరాబాద్ లోని రామంతపూర్ కెసిఆర్ నగర్ లోని కెసిఆర్ నగర్ లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం వీరిద్దరూ కలిసి టీఎస్08 ఎఫ్ జెడ్ 9805 కారులో రాగల రిసార్ట్ కు వచ్చి గది ఒకటి తీసుకుని ఉంటున్నారు. ఆదివారం పురుగుల మందు తాగి జంటగా ఆత్మహత్య చేసుకున్నారు. కాగా ఇరు కుటుంబాలు సభ్యులు వీరిపై అనుమానాలు, అపోహలు ఆరోపించడం వల్ల మనస్థాపానికి, మానసిక క్షోభకు గురై సూసైడ్ లెటర్ రాసి, సెల్ఫీ వీడియోలు చిత్రీకరించి వారి కుటుంబ సభ్యులకు పంపారు. ఆదివారం మధ్యాహ్నం బయటకు వెళ్లి పురుగుల మందు తీసుకొని వచ్చి కూల్ డ్రింక్స్ లో పురుగుల మందు కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇరు కుటుంబాలకు చెందిన బంధువులు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వారి మృతదేహాల వద్ద బోరున విలపించారు. ఇరువురు వేరువేరుగా ప్రేమ వివాహాలు చేసుకొని కాపురాలు చేసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాల సుధాకర్ హైదరాబాదులో ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. సుష్మిల సి ఎం ఎస్ కళాశాలలో అకౌంటెంట్గా ఉద్యోగం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి..)

అమలు చేసే సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఒక్కటి. తొలుత ఈ ఏడాది జనవరి 26న ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో ఒక్కొక్క రెవిన్యూ గ్రామాన్ని పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసింది. ఇదిలా ఉంటే ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరీతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అడుగులు వేసింది. కేవలం పైలెట్ గ్రామాలుగా ఎంపికైన రెవిన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్దిదారులకు మాత్రమే ఇందిమర్మ ఆత్మీయ భరోసా నిధులను వారి ఖాతాల్లో జమ చేసింది. కాగా ఈ పథకం నిలువ నీడ లేని నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనుల్లో ఏడాది కాలంలో కనీసం 25 రోజుల పనిదినాలు చేయాల్సి ఉండటంతో అనేక మంది లబ్దిదారుల్లో ఆశలు చిగురించాయి. సెంటు భూమి లేకపోయినా ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పనిదినాలు చేస్తే ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు అందనున్నాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేధికలను పంపించి ఆరు మాసాలు గడిచిపోతున్నా నేటికీ ఏ ఒక్క లబ్దిదారుడికి భరోసా నిధులు జమకు నోచుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం మాత్రం పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన రెవిన్యూ గ్రామాల్లోని లబ్దిదారులకు మాత్రం భరోసా నిధులు జమ అయ్యాయి. ఇదిలా ఉండగా ఈ ఏడాది జనవరి 25 నాటికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు పథకాల్లో భాగంగా గ్రామ సభల ద్వారా లబ్దిదారుల నుంచి ఆర్జీలను స్వీకరించారు. నల్లగొండ జిల్లాలో 15485, సూర్యాపేట జిల్లాలో 22186, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11551 దరఖాస్తులను లబ్దిదారుల నుంచి స్వీకరించారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్ గ్రామాలుగా ఎంపికైన 17 గ్రామాల్లో 335 మంది లబ్దిదారులను గుర్తించారు. ప్రస్తుతం వీరికి మాత్రమే భరోసా నిధులు అందుతున్నాయి. 2023-24 ఆర్థిక సం.రంలో చేపట్టిన ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజుల పని చేసి ఉండటంతో పాటు సెంటు భూమి లేకుండా ఉండాలన్న నిబంధనలను స్పష్టం చేసింది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో గల 428 గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 10517 మంది లబ్దిదారులను అర్హులైన వారిగా గుర్తించి సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేధికలను పంపించారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు సుమారుగా రూ.6.30 కోట్ల నిధులను విడుదల చేయాల్సి ఉందని అధికారులు గుర్తించారు.

**అధికారులు గుర్తించిన జాబితా ఇదే..**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అధికారులు గుర్తించిన జాబితా ఇలా ఉంది. అడ్డగూడూరు మండలంలో 419, ఆలేరులో 519, ఆత్మకూర్(ఎం.)లో 514, భువనగిరిలో 1028, బీబీనగర్‌లో 623, బొమ్మలరామారం మండలంలో 374, చౌటుప్పల్‌లో 1056, గుండాలలో 544, తుర్కపల్లిలో 239, మోటకొండూరులో 389, మోత్కూరు మండలంలో 347, సంస్థాన్‌నారాయణపురంలో 1105, పోచంపల్లిలో 477, రాజాపేటలో 700, రామన్నపేటలో 911, వలిగొండ మండలంలో 551, యాదగిరిగుట్ట మండలంలో 691 మంది చొప్పున జిల్లాలో మొత్తం 10517 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులుగా అధికారులు గుర్తించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం : జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి ,జూన్ 29 ప్రభాతవార్త:

ఇద్దరమ్మ ఇండ్ల మంజూరు పేరు మీద ఎవరు డబ్బులు వసూలు చేసిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భువనగిరి పట్టణంలోని 18వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన దళారి మోసం వెలుగులోకి వచ్చింది. స్థానికుడైన అందే నరేష్ అనే వ్యక్తి, వార్డు ఆఫీసర్ పేరు చెప్పి ఓ లబ్ధిదారుడి నుంచి రూ.20,000 వసూలు చేశాడన్న ఆరోపణలపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ,ఇతర సంక్షేమ పథకాల పేరిట డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు దళారుల మాటలను నమ్మరాదని,ఎవరైనా మోసపూరితంగా డబ్బులు అడిగితే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని,



ఎవరికైనా మధ్యవర్తుల అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల మేర ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇది పూర్తిగా ఉచితమని, ఎవరైనా 'ఇల్లు ఇప్పిస్తాను' అంటూ డబ్బులు అడిగితే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల పేరు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నట్లయితే సదరు వ్యక్తుల వివరాలు తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు .ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించమని ,గ్రామాల్లోఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# కార్పొరేట్లకు దోచిపెట్టి కార్మికుల పొట్టలు కొట్టే సంస్కరణలు: తుమ్మల వీరారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*

నాడు ఎందరో బలిదానాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టే విధంగా సంస్కరణలు చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం హాలియాలో స్థానిక సుందరయ్య భవన్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ సిఐటియు విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి సాధించుకున్న చట్టాలను స్వాతంత్రానంతరం సాధించుకున్న వేతన చట్టాలను పారిశ్రామిక చట్టాలను మొత్తాన్ని తుంగలో తొక్కి పెట్టుబడుదారులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా కుదించారని ఆవేదన వ్యక్తపరిచారు. కార్మికుడు సంఘం పెట్టే అవకాశం లేకుండా ఈ కోడ్ లో కుదించారని సమ్మెలు చేసే అవకాశం లేకుండా సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా ఇందులో పొందుపరిచారని, యాజమాన్యాల కనుకూలంగా నాలుగు కోడ్ లను తీసుకొచ్చారని నిత్యావసరల వస్తువులధరలకు అనుకూలంగా కనీస వేతన చట్టాలు ఉండకుండా యాజమాన్యాల కనీస వేతన నిర్ణయం చేసే విధంగా పొందుపరిచారన్నారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు




పెడుతున్నారని, అటు వ్యవసాయ రంగాన్ని, ఇటి వ్యవసాయ ఉపాధామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటులో నిర్ణయాలు చేస్తున్నారన్నారు. మోడీ అరాచక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు కర్షకులు వ్యవసాయ కూలీలు మేధావులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ ౹ నారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు ఎస్కే బషీర్, వెంకటమ్మ, లక్ష్మమ్మ, నర్సిరెడ్డి, దుబ్బా చంద్రయ్య, రేబెల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, చిరంజీవి, వేణుగోపాల్, సైదిరెడ్డి, నన్నేసాహెబ్, అన్నేపాక శ్రీను, అనూష తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ అరెస్టు దారుణం

### బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు


**దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మహా న్యూస్ ఛానల్ లో ప్రసారాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు ఆదివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ను రాజకీయం ఎదుర్కోలేక అసత్యాలను ప్రసారం చేసి వ్యక్తిత్వానికి భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా ముసుగులో కొన్ని చానల్స్ ,పత్రికలు పనిగట్టుకొని విషప్రచారం చేస్తున్నాయని .అలా ప్రచారం చేస్తున్న వారి వైఖరిలో మార్పులు రాకపోతే భవిష్యత్తులో మరిన్ని భౌతిక దాడులు జరుగుతాయని హెచ్చరించారు. ఆంధ్ర మీడియా హైదరాబాద్ రాజధాని అడ్డాగా మార్చుకొని తెచ్చిన



తెలంగాణలో ఆనాడు రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా నేడు రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ కు వ్యతిరేకంగా అసత్యాలను మీడియా ముసుగులో ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఆంధ్ర పాలకులకు ఊడిగం చేస్తూ తెలంగాణ వనరులను, సహజ సంపదలను వారికి దోచి పెట్టే విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని చెప్పారు. మహా న్యూస్ పై జరిగిన దాడిని ఖండించిన ప్రముఖులు అదే విధంగా కేటీఆర్ ను వారి వ్యక్తిగత ప్రతిష్టను ప్రతిష్ట దిగదార్చే విధంగా మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మహా న్యూస్ యాజమాన్యం తక్షణమే కేటీఆర్ కు క్షమాపణ చెప్పాలని వారు చేసిన ప్రసారాలు తప్పిదలనీ ఒప్పుకోవాలని రాజు డిమాండ్ చేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*



అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ ఓగిరాల శ్రీధర్ తల్లి ఓగిరాల లీలావతికి సీఎం రిలీఫ్ ఫన్ కింద వచ్చిన 42 వేల రూపాయల చెక్కును నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీ రెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ రామారావు, డాక్టర్ శ్రీధర్, మాజీ ఎంపిటిసి అంజమ్మ సర్దార్, యడవల్లి రాంబాబు, తేరా హనుమంతు, మున్సుబ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతి విద్యాసాగర్, దుబ్బాక నరసింహా రెడ్డి లు స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, గుడిపాటి లక్ష్మీ ౹ నరసింహ, వెలిమినేడు సింగల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బొబ్బల రాంరెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, పాల శివ, దేశపాక రాజేష్, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# యువత డ్రగ్స్ ఆన్లైన్ బెట్టింగ్ కు బానిసలు కావద్దు

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*

యువత డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ కు బానిసలు కావద్దని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక మేక లింగయ్య భవన్లో సంఘం మండల కమిటీ సమావేశానికి హాజరై మాటాడారు. యువకులు ఈ చెడు అలవాటులకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేక మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక, ప్రభుత్వాల ప్రోత్సాహం లేక తమ జీవితాలను దిన దిన గండంగా గడుపుతు డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడుతున్నారని అన్నారు. సమావేశంలో పంది నరేష్, వడ్డగాని మహేష్, అవిశెట్టి కిరణ్, కూనూరు గణేష్, అవిశెట్టి మహేష్, భరత్, మనోజ్, వివేక్, మనోజ్ కుమార్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# పేకాటరాయుళ్లు నలుగురు అరెస్టు

### ...ఇద్దరు పరారి

*చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:*



పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండలపరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు,ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నట్టు తెలిపారు. వారి వద్దనుండి 4మోటార్ సైకిల్స్, 4సెల్ఫోన్స్,13,500రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*పెద్దవూర, జూన్ 29 ప్రభాతవార్త*



సిద్ధార్థ స్కూల్ ఎస్ ఎస్ సి 200910 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని అనంతరం ఆనాటి సిద్ధార్థ యజమాన్యం బోధన చేసిన ఉపాధ్యాయులు శ్రీనివాస చారి ,సలికంటి వెంకటయ్య, కర్ణ సైదిరెడ్డి కర్ణ రాణి, షరీఫ్, పద్మ నరసింహ, నరేందర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కేతావత్ రంగానాయక్, హనుమాన్ నాయక్, వేణు నరేష్, సత్యనారాయణ, నగేష్ కృష్ణమూర్తి, గణేష్ సీతారామయ్య, నరహరి, నాగు, రవికుమార్, హనుమ లావణ్య ,రోజా, సరిత, మోనిక, అనిత ,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ట్రాక్టర్ బ్యాటరీను అపహరించిన దొంగలు

*నల్గొండ రూరల్ జూన్ 29, ప్రభాతవార్త:*



నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామ శివారులోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని స్వరాజ్ ట్రాక్టర్ బ్యాటరీని శనివారం రాత్రి దొంగలు అపహరించారు. మండలంలోని ఖాజీ రామారం గ్రామానికి చెందిన కొప్పుల రమేష్ రోజువారీగా పొలం దున్ని పొలంలో ట్రాక్టర్ పెట్టి యధావిధిగా ఇంటికి రావడం జరిగింది. ఆదివారం ఉదయం ట్రాక్టర్ దగ్గరికి వెళ్లి చూడగా దొంగలు ట్రాక్టర్ బ్యాటరీని అపహరించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కొప్పుల రమేష్ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును గమనించి, సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం బాధితుడు కొప్పుల రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## కలకోవలో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన



మునగాల జూన్ 29 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కలకోవ లో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన ను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల .నాగరాజు మాదిగ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జండా దిమ్మెలనునిర్మించుకొని ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనికోరారు .ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాతకోట్ల .బాలయ్య మాదిగ మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, కుడుముల వీరయ్య, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మంద రాజేష్, పాతకోట్ల సురేష్, మునగలేటి .వెంకటేశ్వర్లు, చిర్రా. వీరబాబు, పాతకోట్ల .గోవర్ధన్, చీర్ల .వంశీ, గద్దల.గిరి, కన్నెకంటి. ఉప్పలయ్య, చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



కోదాడ జూన్ 29, (ప్రభాతవార్త) :

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలో 8వ వార్డు నందు 6 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల విజ్ఞప్తి తో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకం జాప్యం జరిగినట్లయితే తనని నేరుగా కలవాలని కోరారు. అనంతరం ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో పార్కును, సెగ్రిగేషన్ డంపింగ్ యార్డ్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు తునం కృష్ణ, రామినేని శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆరువేల పెన్షన్ వెంటనే ఇవ్వాలి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 29, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ 4వేల నుంచి రూ 6 వేలకు ప్రభుత్వం పెంచాలని పలువురు వికలాంగుల సంఘం నాయకులు కోరారు. ఆదివారం సంఘ సమావేశంలో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఎంతో మంది వికలాంగులు నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని మంజూరు కోసం ఎదురు చూస్తూ ఉన్నారని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వికలాంగ సంఘం నాయకులు శ్రీ పొనుగుపాటి లక్ష్మణ్ రావు,.కాలం శ్రీనివాసరావు ఇందిరాల పిచ్చయ్య. కృష్ణమూర్తి రూపారాణి గుంజ గోవమ్మ పాల్గొన్నా రు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం



నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా ఫ్లెక్సీ చేత పట్టుకొని విచిత్ర వేషాధారణతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలను దరిచేరనీయవద్దన్నారు. ఉపాధ్యాయుడు ప్రభాకర్ చేస్తున్న ప్రచారం అభినందనీయమన్నారు. అందరి సహకారంతో గ్రామాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మునగాల జూన్ 29 (ప్రభాతవార్త)

దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది .వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం మునగాల మండలం హమాలీ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడులను తేవడం వల్ల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేస్తున్నారని అన్నారు .దేశం లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక పోవడం అన్యాయమన్నారు. హమాలీ పని చేస్తున్న హమాలీ కార్మికులకు నడుములు వంచి, బరువులు మోసి పని చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు, టిబి జబ్బులు వచ్చి ముప్పై ఏండ్ల కు వృద్దాప్యం లోకి వస్తూ చనిపోతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె లో అన్నీ రంగాల లో పని చేసే కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ సెక్టార్ లో పని చేసే ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశం లో సీఐటీయూ మునగాల మండల కన్వీనర్ బచ్చలకూరి .స్వరాజ్యం, హమాలీ యూనియన్ అధ్యక్షుడు మైసయ్య గౌడ్, అంజయ్య, మురళి, సైదులు సాలయ్య, జంబయ్య, వీరన్న, జానయ్య, మోహన్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. సాగర్ ఎడమ కాలువపై నిర్మించిన పథకాలన్నీ నిర్వహించే బాధ్యత ప్రభుత్వం చేపట్టాలన్నారు. రైతులు నిర్వహించలేని పరిస్థితి నెలకొందన్నారు. లిఫ్ట్ లన్ని పూర్తిస్థాయిలో నడిచేలా నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరందక వందలాది ఎకరాలు బీళ్లుగా ఉన్నాయన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. లేబర్ కోడ్ లతో నష్టం జరుగుతుందన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

కోదాడ వార్త



## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా అందజేసే ఉపకరణాల నిమిత్తం దరఖాస్తులు జులై 5 లోపు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకునే గడువు జులై 5 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్ చైర్లు అంతర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేస్తారు. దరఖాస్తులను టీజీ ఓబీఎం ఎంఎస్ వెబ్సైట్లో చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

దివ్యాంగులకు, ఆసరా పింఛన్దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వము ఇచ్చిన హామీ అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు పింఛను, ఆసరా పెన్షన్ లు నాలుగువేల రూపాయలు, ఎక్కువ వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వ హామీని అమలు చేయాలంటున్నారు. జులై 3 లోపు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 18 మాసాలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిమిత్తం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. అర్హత కలిగిన వారు నేషనల్ అవార్డ్స్ టు టీచర్స్ ఎడ్యుకేషన్ జి ఓ వి ఇన్ వెబ్ సైట్ లో జులై 13 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్టర్ చేసిన ఆన్లైన్ రెండు ప్రజలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక

నడిగూడెం, జూన్ 29, (ప్రభాతవార్త):

సేవాలాల్ రైతు సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన లావూరి బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు. హైదరాబాదులో జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందున సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## పూర్వ విద్యార్థిని పరామర్శించిన బ్రదర్ దానియేల్



మఠంపల్లి. జూన్ 29 (ప్రభాతవార్త).

జీవితం ఎలాంటి స్థితిని ఇచ్చిన అంగీకరించి ముందుకు సాగుతూ జీవితంలో గెలవాలి అని వివేకవర్ధని పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ దానియేలు అన్నారు. 198788 సంవత్సరంలో వివిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పోతబత్తిని శ్రీనివాస్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు కోల్పోవడంతో విషయం తెలుసుకున్న బ్రదర్ దానియల్ శ్రీనివాసును పరామర్శించి అతనిలో మనోధైర్యాన్ని నింపాడు ఆత్మస్థైర్యం కోల్పోరాదని తదుపరి జీవితాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని శిష్యుడికి మనోబలాన్ని ఇచ్చారు ఎన్నో సంవత్సరాల క్రితం తన వద్ద చదువుకున్న శిష్యుణ్ణి గుర్తుపెట్టుకుని తనని పరామర్శించడానికి వచ్చిన ప్రధానోపాధ్యాయుని చూసి శ్రీనివాస్ బావుద్వేగానికి గురయ్యాడు




# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

*భువనగిరి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త :*

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీలో హాజరై మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం మార్చాలని ప్రయత్నం చేస్తుందని,దేశంలో బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ విధానాలకు అనుకూలమైన చట్టాలు తీసుకురావాలని నాలుగు కోడ్ లుగా విభించి కార్మికులను మోసం చేస్తు యాజమాన్యాలకు కార్మికులను బానిసలుగా మార్చే విధానాన్ని వ్యతిరేకిస్తూ



జూలై 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని మన హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ, మున్సిపల్ యూనియన్ నాయకులు ఊదరి రామచందర్, ఆడేపు వెంకటేష్, రవి,విజయ్, గద్దె యాదగిరి, కుమార్, రాజలింగం, రాజయ్య, బిక్షపతి,శాంతమ్మ,లక్ష్మీ నరసింహ,పొట్ట సునీత,వరమ్మ, సుజాత తదితర కార్మికులు పాల్గొన్నారు.

# బుగ్గయ్య మృతికి సంతాపం తెలిపిన ద్యైద రవీందర్

*రామన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త*



మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ వెంకన్న యాదవ్ తండ్రి అయిన రేఖ బుగ్గయ్య మృతి చెందగా ఆదివారం ఆయన మృత దేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్యైద రవీందర్ పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెలమల్ల లింగారెడ్డి, యా దవ సంఘం అధ్యక్షుడు పద్మా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ఆగు సత్యనారాయణ, జోగు మల్లేష్, ఐలయ్య, లింగయ్య, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు

# వాటర్ ప్లాంట్ పున:నిర్మాణ చేసిన ఎమ్మెల్యే



*ఆత్మకూరు(ఎం), జూన్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన నీటి శుది కేంద్రం (వాటర్ ప్లాంట్)ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి ఆదివారం పునః ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధ మంచినీటిని ప్రజలకు అందించాలని సూచించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి మాట్లాడుతూ 2019లో కాల్వపల్లి గ్రామానికి నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ వినియోగంలో లేకపోవడంతో గ్రామస్తులు వాటర్ ప్లాంట్ ను అడగగా మళ్ళీ అప్పటి ఫిల్టర్ ను బాగు చేయించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాటర్ ఫిల్టర్ ను పునః ప్రారంభం చేశామన్నారు. ప్రజల దాహార్తి తీర్చడానికి మండల పరిధిలోని గ్రామాలకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బంది పడకూడదని ప్రజలు కోరిన ప్రతి గ్రామంలో మంచి నీటి శుది కేంద్రాలను ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నావంతు సహాయం చేస్తున్నానని ఇంకాముందు కూడా మంచి సేవ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

*ఆత్మకూరు(ఎం), జూన్ 29 ప్రభాతవార్త :*

జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని, మాదిగ అమరులను స్మరించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ అన్నారు. ఆదివారం మండలంలోని సింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల అత్యవసర సమావేశంను గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల చంద్రస్వామి మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జూలై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9!! రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని



అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 7 న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,మండల సీనియర్ నాయకులు మందుల లింగస్వామి మాదిగ, మందుల విజయ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, మందుల ఇసాక్ మాదిగ,మందుల కృష్ణ మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు ఆడిపు బిక్షపతి మాదిగ, మహిపాల్ మాదిగ, కరుణాకర్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, దినేష్ మాదిగ, దుర్గాప్రసాద్ మాదిగ, వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ ను ఢీకొన్న కారు

*బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త:*



ట్రాన్స్ ఫార్మర్ ను కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బ్రాహ్మణపల్లి దుర్గమ్మ గుడి దగ్గర గల ట్రాన్స్ ఫార్మర్ ను ఆదివారం తెల్లవారుజామున సికింద్రాబాద్ నుండి కారు ఢీకొట్టడంతో ట్రాన్స్ ఫార్మర్ పూర్తిగా ధ్వంసం అయినట్లు తెలిపారు కారు డ్రైవర్ చమన్ సింగ్ అది వేగంగా నడపడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలైనట్లు తెలిపారు. లైన్ మెన్ కందుకూరి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ముందుకు సాగాలి

*బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త:*

అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రెండవ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైన భారత రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా భారతదేశ పౌరులందరు శాంతి సామరస్యంతో తమ జీవితాలను గడపవచ్చునన్నారు. అంబేద్కర్ జ్ఞానాన్ని ఆశయాలను నేటి తరం యువత అనుసరించి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానాన్ని ప్రజలకు అందించేందుకు ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని ప్రజలందరూ ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో కొండమడుగు గ్రామ మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి,మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాల్ రాజు,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్లు బండమీద జంగయ్య గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్, బుశపాక మల్లేశ్, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీర ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు మొల్గరం పాండు, చిన్నగల్ల అశోక్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు, మాజీ వార్డు సభ్యులు కడెం జంగయ్య, మొల్గరం బాల్ నర్సింహ,బీజేపీ యువ నాయకులు కురిమిండ్ల భాను గౌడ్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మంద శ్రీశైలం, కాడిగల్ల భూపాల్, మంద భాస్కర్, బొడ్డు శివ బాబు, ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, నాయకులు బొడ్డు హరిశంకర్,ఏర్పుల సుక్కయ్య, మొల్గరం భరత్,మొల్గరం బంటి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఉప్పల నాగమల్లు

*తుంగతు ర్తి . జూన్ 29.ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన ఉప్పల నాగమల్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల నాగమల్లు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యమకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి కి. ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి

**చండూరు,29జూన్,(ప్రభాతవార్త):** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం భారత్‌చంద్ర ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీలోని 10వార్డులను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్‌పార్టీ



కోఆర్డినేటన్ గంట సత్యం మాట్లాడుతూ వార్డుకు 15మందిచొప్పున కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను నియమించుకోవాలని, వార్డులోగల సమస్యలను పార్టీ అధ్యక్షులకు తెలపాలన్నారు. ఇప్పటినుంచి ప్రతి కార్యకర్త కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉండి సమస్యలు పరిష్కరించి ఆయా వార్డుల్లో పనిచేసినవారికే గుర్తింపు వస్తుందని, అదేవిదంగా పార్టీ స్థానిక ఎన్నికల్లో అవకాశం వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్ధన్, నల్లగంటి మల్లేశం, మాజీ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, మాజీ ఎంపిటిసి కారింగు రామ్మూర్తి, మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి,29జూన్,(ప్రభాతవార్త):** జులై 7న జరుగనున్న 31వ ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు చింతపల్లి మండలంలోని నరసర్ల పల్లి గ్రామంలో ఆదివారం గ్రామసదస్సును చింతపల్లి మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించి, గ్రామశాఖ నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30సంవత్సరాల ఉద్యమ



ప్రస్థానం సాధించిన విజయాలు ఇకపై జరగబోయే ప్రయాణం, ప్రస్తుతం చేపట్టవలసిన, జులై 7న జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అంశాలగురించి మాట్లాడటం జరిగిందన్నారు. నరసర్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడుగా నల్ల సురేందర్‌మాదిగ, ఉపాధ్యక్షులు నల్ల మధుమాదిగ, పల్లె మొగులాన్‌మాదిగ, ప్రధాన కార్యదర్శులు నల్ల సైదులు మాదిగ, నల్ల విష్ణుమాదిగ, కార్యదర్శి ఎలిమినేటి సైదులుమాదిగ, నల్ల వెంకటయ్య మాదిగ, కార్యవర్గసభ్యులు నక్క శివమాదిగ, కోశాధికారి నల్ల రమేష్‌మాదిగ, గౌరవాధ్యక్షులు పల్లె కృష్ణమాదిగ, సహాయ కార్యదర్శి నల్ల గణేష్ మాదిగ, సోషల్ మీడియా గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల గిరిమాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెస్‌ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంబవ్, నక్క సిరిన్, నల్ల వెంకటరమణ, పల్లె అనిల్, నల్ల శంకర్, నల్ల సాయిబాబ, ఎలిమినేటి చింటూ పాగాల శివ, తదితరులు పాల్గొన్నారు.

# నిజాముద్దీన్ మృతి పార్టీకి తీరని లోటు: ఉత్తమ్

**హుజూర్‌నగర్ రూరల్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాముద్దీన్ మృతి పార్టీ కి తీరని లోటు అని భారీ నీటి పారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిజాముద్దీన్ ఎంతగానో కృషి చేశాడని అన్నారు. లింగగిరి గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని, నిజాం మృతి పార్టీ కి తీరనిలోటు అని, చివరి నిమిషం వరకు కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించిన నేత నిజామొద్దీన్ అని ఆయన చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. నిజాం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉత్తమ్ వెంట నివాళులర్పించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, భూక్యా








మంజీ నాయక్, తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అట్లూరి హరిబాబు, కోడి ఉపేందర్, గంజి శివ, అజీజ్ పాషా, వల్లపుదాసు కృష్ణ, ఆదేర్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సోమయ్య మృతి బాధాకరం

**చింతపల్లి,29జూన్,(ప్రభాతవార్త):** శివర్ల సోమయ్య మృతి బాధాకరమని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అ భివృద్ధిసంస్థ నల్లగొండజిల్లా మేనేజర్ ముర్రు పాండురంగారావు అన్నారు. చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం పాండురంగారావు పరామర్శించి, మృతిని భార్య గంగమ్మకు ఆర్థిక సహాయంగా వెయ్యిరూపాయలు, 25కిలోల బియ్యం అందజేశారు. ఇదేవిదంగా గ్రామంలో ఎవరు చనిపోయినా కూడా ఆర్థిక సహాయం చేస్తూ గ్రామస్తుల మన్ననలను పొందుతున్నారు పాండురంగారావు. ఈ కార్యక్రమంలో శివర్ల శంకర్ యాదవ్, కాయితి శ్రీనివాస్‌రెడ్డి, శివర్ల పర్వతాలు, రాములు, వెంకటయ్య, శ్రీను, శంకర్, జనార్దన్ రావు, శివర్ల అంజయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.






## మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు తరలిన నాయకులు



**కొండమల్లేపల్లి,29జూన్,(ప్రభాతవార్త):** కొండమల్లేపల్లి కేంద్రంలోని దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మున్నూరు కాపు కులస్తుల మండల అధ్యక్షులు ఆదివారం హైద్రాబాద్‌లో జరగబోయే మున్నూరు కాపుల రాష్ట్రస్థాయి అధ్యక్ష ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొని ఓటింగ్ వేయడానికి మున్నూరుకాపు నియోజకవర్గం కోఆర్డినేటర్ కోట్ల జగదీష్‌పటేల్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. మున్నూరు కాపులంతా ఏకమై ఒక్కతాటిపై నిలబడి తెలంగాణ ప్రభుత్వం నుండి తమకు కావాల్సిన హక్కులను పొందడానికి శ్రమిస్తామని, కాపు కార్పోరేషన్ ఏర్పాటుచేసి వివిదరకాల రుణాలను పొందడానికి కావాల్సిన నిధులను మంజూరు చేసేవిదంగా జిల్లా, రాష్ట్ర అధ్యక్షులపోరాటానికి తమ మద్దతు తెలుపుతామని, అందుకు సమర్ధవంతమైన నాయకుడిని అధ్యక్షులుగా ఎన్నుకోవడానికి నిర్వహించబోయే ఓటింగ్‌లో పాల్గొనడానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల అధ్యక్షులు ఆమనగంటి కృష్ణ, బోయినపల్లి రాజు, లోకసాని నరేందర్, గోపర్ల శ్రీనయ్య, పాల్వాయి నిరంజన్, కోట్ల కృష్ణ, పెద్దిశెట్టి సుధాకర్, పన్నాల శ్రీనయ్య, కోట్ల జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యం

**కొండమల్లేపల్లి,29జూన్,(ప్రభాతవార్త):**



గంజాయిరహిత సమాజమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కొండమల్లేపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై ఆదివారం యువతకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ చర్యల్లో భాగంగా యువతకు, సమాజానికి గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగంవల్ల జరిగే అనర్థాల గురించి పోలీసులు వివరించారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగంవల్ల కలిగే నష్టాలపై మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గంజాయి వినియోగం, రవాణాకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు గంజాయి, డ్రగ్స్ వల్ల వ్యక్తిగతంగా తమకు, సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని, వాటిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. మత్తు పదార్థాలవల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి, అధిక వడ్డీలకు పాల్పడేవారు మత్తు పదార్థాల తోపాటు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ భాస్కర్, వెంకటేశ్వర్లు, చందు, శేఖర్, పాల్గొన్నారు.

## టిజిఎంఎస్ స్కూల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**మర్రిగూడ,29జూన్,(ప్రభాతవార్త):**



మర్రిగూడలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్వరూపారాణి తెలిపారు. 6,7,9 తరగతిల్లో ఖాళీ సీట్లు ఉన్నాయని, చేరాలనుకునే విద్యార్థులు టిజిఎంఎస్ ఆఫీసులో సంప్రదించాలని ఆమె తెలిపారు. ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయనివారు సైతం చేరవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కి మద్దతుగా నిలవండి
అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తాము
ములుగు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతాము
ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులువంగ.రవియాదవ్



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి. అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం కాగా వంగ.రవి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉచిత బస్సు,500 గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ, రైతు భరోసా,పేద ప్రజలకు అందుబాటులో భూ భారతి చట్టం,200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి అనేక పథకాలను అమలుచేసింది.కావున ఈ మన ప్రజా ప్రభుత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలు(వార్డు మెంబర్ నుంచి జిల్లా చైర్ పర్సన్ వరకు)స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుతవ్వాన్ని ఆశీర్వదించి,అండగా నిలబడి గెలిపించాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్ గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యాసం రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుబుద్దీన్, ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకీల్, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి లావుడియా రమేష్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, బీసీ సెల్ జిల్లా నాయకులు ఓజ్జల కుమార్, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ చారి, మైనార్టీ సెల్ పట్టణ నాయకులు సలీం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తకొండ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

నేడు జిల్లా కేంద్రంలో జరిగేఉద్యమకారుల శాంతియుత దీక్షలను జయప్రదం చేయాలి.
తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం
ఉమ్మడి జిల్లా కో కన్వీనర్. కందిగట్ల జయ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ,నేడు జిల్లా కేంద్రాల్లో ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతియుత దీక్షల ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమ కారుల మహిళా విభాగం మండలం సమావేశం మండల అధ్యక్షురాలు యాస కళమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో వ్యయ ప్రయాసలు, కష్టనష్టములకు ఓర్చుకొని చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రము సాధించుకున్నామని అన్నారు. ఎందరో ఉద్యమ కారులు ఆర్థికంగా ఆరోగ్యంగా కుటుంబ పరంగా నష్టపోవారు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వము కూడా వీరిని ఆదుకోలేదని పేర్కొన్నారు.రోజుల తరబడి నెలల తరబడి సంవత్స రాల తరబడి ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడి సాధించుకుందామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానుఫస్ట్ లో పెట్టిన ప్రకారము ప్రతి ఉద్యమకారులకి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ మరియు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం హెల్త్ కార్డులు మంజూరి చేస్తామన్నారు. పైన పేర్కొన్న హామీలను విడతల వారీగా అమలు పరచాలని రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరడమైనది. ఉద్యమకారుల హామీలను అమలు పరచాలని 30 వ తారీకు జరగబోయే శాంతియుత దీక్ష కు మద్దతుగా అందరూ ఉద్యమకారులు ములుగు జిల్లా కేంద్రంలో హాజరు కాగలరని దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సంధ్య, ఉద్యమకారుల రాష్ట్ర మహిళా విభాగం కోకన్వీనర్ యాస పూలమ్మ , జిల్లా అధ్యక్షురాలు బత్తుల రాణి మరియు మండల ఉపాధ్యక్షురాలు యానాల ఉపేంద్ర, కార్యదర్శి సామ సమ్మక్క, కోశాధికారి సామ సరోజిని పిట్టల గీత రేగుల మల్లమ్మ పిట్టల భాగ్యలక్ష్మి నిమ్మల సుహాసిని దేవరపల్లి శకుంతల కొండి సుజాత తుక్కాని సుగుణ మరియు తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు పెండెం హేమాద్రి, కొండి రమేష్ హాజరైనారు.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

టి యు ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి.భద్రయ్య.




**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణా ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలోనీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు, 25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. .ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమ కారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

జాతీయ రహదారి పక్కన ముళ్లపొదల తొలగింపు

**ఏటూరు నాగారంజూన్ 29 ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ కు ఏటూరు నాగరం పోలీసు లు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి కి ఇరువైపులా ఉన్నటువంటి ముల్లపొదలను జెసిబి సహాయం తో ఆదివారం తొలగించారు రోడ్డు ప్రమాదాల నివారణ నేపథ్యం లో, వాహన దారుల భద్రత కోసం,.ఎస్ఐ ఎన్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపోదలు పెరిగి ఉన్నాయని ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహన దారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని, గతంలో కొన్ని ప్రమాదాలు జరిగినందున సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం అని తెలిపారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సి న అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.



# పోలీసులకు చిక్కిన గంజాయి విక్రయ ముఠా..

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త.*



వెంకటాపురం మండలంలోని బీసీ మర్రిగూడెం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గంజాయితో పట్టుబడిన ఘటన ఏజెన్సీ ప్రాంతంలో చర్చంశనీయమైంది. శనివారం సాయంత్రం వెంకటాపురం మండల పరిధిలోని బీసీ మర్రిగూడెం పరిసరాలలో గంజాయి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడగా వారిని పట్టుకుని విచారించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సాధనపల్లి మోళి(26), సంఖ్య. ప్రశాంత్ కుమార్(25), గుండమల్ల రోహిత్(24),చిడం శివరాం ప్రసాద్(21), వీరు నలుగురు కూడా వెంకటాపురం మండల వాసులని తెలిపారు.వీరితో పాటు ఉన్న అయిదవ వ్యక్తి క్నుర్స.నీలమణికంట(24) అనే వ్యక్తి పారిపోవడం జరిగిందనీ ఇతను కూడా వెంకటాపురం మండలం నివాసి అని తెలిపారు.పట్టుబడిన నిందితుల నుండి1.186 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, ఈ గంజాయి విలువ సుమారు 59,300/ రూపాయల వరకు ఉంటుందని,ఈ గంజాయిని చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్టుగా విచారణలో తేలింది.ఈ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు అమ్మినా, కొన్నా,కల్గిఉన్నా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ బండారి.కుమార్ హెచ్చరించారు.అదే విధంగా ఇటువంటి కార్యకలాపాలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తీసుకోబడతాయని వెంకటాపురం మండల ప్రజలందరికీ సీఐ బండారి.కుమార్ తెలిపారు.

# విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



(ప వ ా ద వ శ ా త ్త విద్యుదాఘాతంతో మండలంలోని మల్లయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువ గల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా కన్నీరుమున్నీరైయ్యాడు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన వేడుకున్నాడు.

# ఇందిరమ్మ ఇల్లు కొరకు కలెక్టర్ కి వినతి పత్రం

గత వానకాలంలో వాగు వరద ముంపులో కొట్టుకపోయిన మాకు న్యాయం చేయాలి.



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ స్తుడు బండ మొగిలి తండ్రి సారయ్య గత వాన కాలంలో వచ్చిన వరద వల్ల మా ఇల్లు కొట్టుకపోయి మా అమ్మా, నాన్న, నానమ్మ వరదప్రాహంలో చిక్కుకొని చనిపోయారు. ఉండడానికి ఇల్లు లేదు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ పథకం కింద అర్హుడైన మాకు ఇవ్వకుండా వేరే వాళ్ళకి కేటాయించడంతో నాకు అన్యాయం జరుగుతుందని కలెక్టర్ కి ఇందిరమ్మ ఇల్లు కొరకు వినతి పత్రం మాకు తగిన న్యాయం చేయాలని కోరారు. కాగా వరదలు కొట్టుకుపోయిన మృతుల కుమారుల్లో ఒకరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్టుగా తెలిసింది.

## ఆరెగూడెం పాలకేంద్రం చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మ

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామం లోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా కొలను యాదమ్మ, సాపిడి సత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మను ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, పాడి రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, నాయకులు నాగంపల్లి కిషోర్, సప్పిడి నర్సిరెడ్డి, మురాల శేఖర్, సాపిడి యాదగిరి, రాచమల్ల తిరుమలయ్య, కొలను సత్తిరెడ్డి అరూరి నరసింహ, మోటే పవన్, ధరణి, శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవెల్లంల పాలకేంద్రం చైర్మన్ గా బత్తుల ప్రవీణ్

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘానికి ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా నకిరేకంటి చిన్న అంజయ్య, జనగాం అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్మన్ గా బత్తుల ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్



**కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త** యువత క్రీడలపై దృష్టి సారించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దుగినవెల్లిలోని ఎస్సీ కాలనీలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటలాడాలి. ఈ సందర్భంగా ప్రసన్న రాజ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి విషయాలపై దృష్టి సారించాలని, క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మత్తుపానీయాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. యువత తమ బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారా తమ బ్రతుకు మార్గాన్ని మార్చుకొని జీవితంలో ఉన్నతవంతులుగా స్థిరపడాలని ఆకాంక్షించారు. యువతకు అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఎసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండల కేంద్రంలో నేతివిద్యాసాగర్ జన్మదిన వేడుకలు

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 29** కేతేపల్లి మండల కేంద్రంలో మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ



కార్యక్రమంలో పాల్గొన్న వారు కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీరంజాన్ రెడ్డి,మట్టి సల్మాన్, జటంగి వెంకట నరసయ్య మహేందర్ రెడ్డి, జోగి రెడ్డి, యాదవ్, పరుశయ్య, ఆవుల నిర్మల వెంకటేశ్వర్లు, మంగమ్మ, వీరాచారి ముత్తయ్య,రవి, ఇతర కాంగ్రెస్ యూత్ నాయకులు, అందరూ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మెన్ నేతి విద్యా సాగర్ పుట్టినరోజు వేడుకలు

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్!!



**ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 29** తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ నీటి విద్యాసాగర్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నామిరెడ్డి కృష్ణారెడ్డి, చత్రపతి ,బడుగుల శేఖర్, దుర్గయ్య మాద లింగస్వామి పెరుమల్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి శ్రీనివాస్, యాదగిరి, రాజా శేఖర్, పందిరిసతీష్, నకిరేకంటి మధు,తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## లింగస్వామి పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ రేముడాల లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, గుడిపాటి లక్ష్మీనరసింహ, సాగర్ల గోవర్ధన్, ఇబ్రహీం, పాల శివ, సిలువేరు శేఖర్, వనమా నిఖిల్, గంగాపురం గణేష్, చొల్లేటి శ్రీకాంత్, మోబిన్ తదితరులు ఉన్నారు.




## పలువురి పరామర్శ

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిజెపి నాయకులు గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగస్వామిని పరామర్శించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ నాయకులు చికెళ్ళమెట్ల అశోక్, కోనూరు సంజయ్ దాస్ గౌడ్, కన్నెబోయిన మహాలింగం తదితరులున్నారు.

## చిట్యాల వాసికి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



చిట్యాలకు పట్టణానికి చెందిన ఏనుగు నరసింహారెడ్డి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న నరసింహ రెడ్డి కి అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. 15 రోజులలో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఏనుగు నరసింహారెడ్డి ప్రస్తుతం శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిన్ననాటి మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## నేడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన చేయనున్న ఎమ్మెల్యే

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే వేముల వీరేశం నేడు పరిశీలన చేస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ లు తెలిపారు. త్వరలోనే అర్హులను గుర్తించి ఇండ్లను పంపిణీ చేయనున్నట్లు వారు వివరించారు.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 29*



నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ధనమ్మ కి సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్దమండవకి చెందిన 85 ఏళ్ల ధనమ్మ వారి ఇద్దరు కొడుకులు భూషి, దశరథ, మస్కులర్ డిస్ట్రోఫీ తో బాధపడుతున్నారు, పేదరికం వెంటాడుతున్న కంటికి రెప్పలా వారిని కాపాడుకుంటుంది. ఆ కుటుంబానికి ఆదివారం వారి ఇంటికి వెళ్లి పదివేల రూపాయలు సాయం అందించారు,ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, వంగూరి వినయ్ పాల్గొన్నారు. బాధితులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# భవిష్యత్తులో కూడా భక్తులకు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక నిర్ణయాలు

*యాదగిరిగుట్ట, జూన్ 29 ప్రభాత వార్త*

శ్రీ లక్ష్మీ ౖ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఆదివారం కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకట్రావు ప్రధాన కార్యాలయం లో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో కొండపైన గల సెక్యూరిటీ సి సి కెమెరాల మానిటరింగ్ సిస్టమ్ వాటి పనితీరును మెరుగుపరుచుటకు గాను అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎస్.పి.ఎఫ్. హోంగార్డ్ సిబ్బంది సంఖ్యను పెంచుచూ, ఆలయ భద్రతను కట్టుదిట్టము చేయుటకు ఆదేశించారు. ఆలయ భద్రత దృష్ట్యా



ఆలయ పరిసర ప్రాంతములలో ఆధునిక సాఫ్ట్వేర్ సిసి కెమెరాలను ఆధనముగా ఏర్పాటు చేయుచూ, భద్రత పర్యవేక్షణ కోసం తగు చర్యగైకొనుటకు గాను సంబంధిత అధికారులకు సూచించారు. దేవస్థానం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం ఆలయ ఈవో ఐఏఎస్ వెంకట్రావు నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని ఐదు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. జూలై నెలలో నిర్వహించే ఈ వన మహోత్సవ కార్యక్రమానికి అవసరమయ్యే మొక్కలను సమకూర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. వాహన పూజల స్థలం: శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తుల వాహన పూజ సులభంగా చేసుకొనుటకు కొండ కింద గల ఘాట్ రోడ్డు2 సర్కిల్ పక్కన గల స్థలంలో ఏర్పాటుకు ఆదేశించారు

# కాసులు కురిపిస్తే కాలుష్యం ఖతమైనట్లేనా..

-గ్రామ పెద్దలకు పైకం ముడితే ఇటుకబట్టీలు ఇంట్లో కూడా పెట్టొచ్చు..-అనుమతుల సాకుతో అక్రమాలకు తెరలేపిన వైనం

-అనధికార వసూల్ రాజాలు గ్రామ పెద్దలే-గళమెత్తిన గొంతులు నేడు మూగబోయాయి..

## -గ్రామాభివృద్ధి పేరిట లక్షల రూపాయలు వసూలు

*చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:*

మండ పరిధిలోని తీదేడు, నసర్లపల్లి, గడియగౌరారం, దేన్యతండా, చింతపల్లి, కుర్మపల్లి, ఉమ్మాపురం, తిరుమలపురం, తదితర గ్రామాలలో ఇటుకల వ్యాపారం జోరుగా కొనసాగుతూ ఇటుకబట్టీలకు చింతపల్లి మండలం అడ్డాగామారింది. ఇటుకబట్టీలనుండి వెలువడే దుమ్ముధూళితోపాటు వాయుకాలుష్యం కారణంగా పరిసరప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంటలు, పక్షులు, జంతువులు, సమస్త జీవజాలం కాలుష్యకోరల్లో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితులు దాపురించాయని గగ్గోలుపెడుతూ పర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల, పశుపక్ష్యాదుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ ఉధ్యమాలు చేస్తూ బిగ్గరగా నినదించిన గొంతులకు నేడు బ్రేక్ పడింది. అక్కడినుండి ఇటుక బట్టీలు లేకుండా పోయాయా లేక కాలుష్యంరాకుండా కంచె ఏర్పాటు చేశారా తెలియదుకానీ అప్పుడు గళమెత్తిన గొంతులు ఇప్పుడు మూగబోయాయి. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రగల్బాలు పలికిన కంఠాలకు కాలంచెల్లిందా..కాలుష్యంతో కాకావికలమవుతున్న ప్రాణాలను కాపాడాలని కదనానికి సిద్ధమైన ప్రజా ఉధ్యమ ప్రస్తానం ఎందుకు అర్థాంతరంగా ఆగిపోయిందనే సందేహాలకు విస్తుపోయే సమాధానాలు వస్తున్నాయి. ఆ సమాధానాలు మండల ప్రజల మనసులను బల్లెంతో గుచ్చినట్టుగా తిరిగి ప్రశ్నిస్తున్నాయి. ఒకప్పుడు



కాలుష్యంతో జీవజాతులకు తీవ్ర ప్రాణ నష్టం జరుగుతుందని నసర్లపల్లి గ్రామానిక చెందిన ప్రజలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడంతోపాటు జిల్లా, మండల అధికారులకు ఇటుకబట్టీలను మూసివేయాలని వినతి పత్రాలు అందజేసిన పోరాటంకాస్తా పైసలఆరాటంలో అటకెక్కిందా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇటుక బట్టీలనుండి ఇటుకలు జిల్లా సరిహద్దులు దాటి తరలిపోతుండటంతో మంచి డిమాండ్ పెరగడంతో ఇటుకబట్టీల వ్యాపారస్తులు ఆయా గ్రామాల ప్రజలనుండి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంకాకుండా ఉండటానికి కొంతమంది గ్రామపెద్దలు గ్రామాభివృద్ధి ముసుగులో లక్షల రూపాయలు ముట్టచెబుతున్నారని, కొంతమంది గ్రామ పెద్దలు బట్టీల వ్యాపారులు ఇచ్చే లక్షల రూపాయలను అకౌంట్లో వేసుకుని రొటేషన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా నసర్లపల్లి గ్రామపెద్దలు అధిక మొత్తంలో లక్షల రూపాయలను వసూలు చేసుకొని గ్రామాభివృద్ధిపేరిట వసూలైన సొమ్మును బ్యాంకుల్లో నిలువ చేసుకుంటున్నారని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కాలుష్యకోరల్లో గ్రామప్రజల ప్రాణాలు గాల్లో దీపంలో మారాయని, నాడు రోడ్డెక్కిన గ్రామప్రజలు జిల్లా కలెక్టర్నుండి మండలస్థాయి అధికారుల వరకు



వినతిపత్రాలను అందజేసి రోడ్డుపై రాస్తారోకోలు చేసి తమ నిరసన వ్యక్తంచేసి పెద్దమనుషులుగా చలామణి అవుతూ కాలుష్యంమాట పక్కనపెట్టి నేడు కాసులకు కక్కుర్తిడి ఇటుకబట్టీల వ్యాపారస్తులకు పూర్తిగా సహకరిస్తున్నారనేది టాక్. ఇంత జరుగుతున్నా గ్రామాలలలో సామాన్య ప్రజానీకానికి ఈ తతంగమంతా తెలియకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. నాడు అమాయక ప్రజలను ఉసిగొల్పి నేడు తమ స్వార్థ్యంతో ఇటుక బట్టీల వ్యాపారస్తులతో అక్రమ లావాదేవీల వ్యాపారం కుదుర్చుకొని గ్రామసంక్షేమాన్ని గాలికి వదిలారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాభివృద్ధి పేరిట వసూలు చేసిన పెద్దమొత్తంలోని లక్షల రూపాయలు దర్వినియోగం అవుతున్నాయని గ్రామస్తులు ఆంధోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇటుక వ్యాపారాలు అరికట్టి బట్టీలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించి, పెద్దమనుషుల రూపంలో జరిగిన

లావాదేవీలపై విచారణజరిపి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని, పెద్ద మొత్తంలో

వసూలు చేసిన సొమ్మును గ్రామాభివృద్ధికి వినియోగించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# యాదాద్రిలో భక్తుల సందడి

*యాదగిరిగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త*

!!యాదగిరిగుట్ట శ్రీలక్షి ౖనరసింహ స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ లక్షీ ౖనరసింహ స్వామి ధర్మ దర్శనానికి సుమారు 3 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీ లక్షి ౖ నరసింహ స్వామి వారి నిత్యాకల్యాణం, శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొన్నారు. స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు, ప్రసాదాలు కొనుగోలు క్యూ లైన్లలలో బారులు తీరారు. అర్జీత సేవలు దైవదర్శనాలతో అధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రత్యేక దర్శనం, ఉచిత దర్శనం క్యూ లైన్ లలో భక్తులు వేచి ఉన్నారు. ప్రధాన ఆలయంతో పాటు అనుసంద శివాలయం లో అరాదాన పర్వాలు కొనసాగాయి. కొండ క్రింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో స్వామి వారి వ్రత పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణ కట్ట, పుష్కరిణి, ఆలయ పరిసరాల్లో యత్రికుల వాహనాలతో పార్కింగ్ నిండిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో అధికారులు తగు చర్యలు చేపట్టారు.



## కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకుడు నిజాముద్దీన్ మృతి

*హుజూర్‌నగర్ రూరల్,జూన్ 29,ప్రభాతవార్త:*



లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ నిజాముద్దీన్ (62) గుండెపోటు తో ఆదివారం మృతి చెందారు. మంత్రి ఉత్తమ్ కు మార్‌రెడ్డి కి ముఖ్య అనుచరుడిగా ఉంటూ లింగగిరి గ్రామసర్పంచ్ గా సేవలందించారు. గ్రామ అభివృద్దిలో తన వంతు కృషిచేసారు. రిజర్వేషన్ ల వల్ల ఆయన భార్య ఫాతిమా నిజాముద్దీన్ ఎంపీటీసీగా, జడ్పీటీసీగా ఎన్నికయ్యి సేవలందించారు. నిజాముద్దీన్ గ్రామంలో ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రస్తుతం నిజాముద్దీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ , సిపిఎం, పలు ట్రేడ్ యూనియన్ నాయకులు, గ్రామ ప్రజలు, నిజాం పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. నివాళిలు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి, పోషనబోయిన హుస్సైన్, దుగ్గి బ్రహ్మం, ఎల్లారెడ్డి, ఐఎన్‌టి యూసి నియోజకవర్గఅధ్యక్షుడు బెల్లంకొండగురవయ్య గౌడ్ పాల్గొన్నారు.

## మహాన్యూస్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



*హుజూర్‌నగర్ రూరల్,జూన్29,ప్రభాతవార్త:*

సమాజంలో పేరు ప్రఖ్యాతలున్న వ్యక్తులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మహాన్యూస్ ఛానెల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గోపాలపు రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటిఆర్ తో పాటు బిఆర్ఎస్ నేతలపై ఆధారాలు లేకుండా మీడియా ముసుగులో నిరాధారమైన ఆరోపణలు ప్రసారం చేస్తూ పార్టీతో పాటు పార్టీలో ఉన్న అగ్రనేతలపై తప్పుడు ప్రచారం చేస్తూ విషం చిమ్ముతున్న మహాన్యూస్ ఛానెల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్టాన్ని సాదించిన ఉద్యమనేత కేసిఆర్ కుటుంబం పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ తతంగమంతా అదికారపార్టీ నాయకుల అండతోనే నడుస్తుందని మండిపడ్డారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొన్నిమీడియా సంస్థల యజమాన్యం చిల్లరకోసం జర్నలిజం ముసుగులో తెలంగాణలో వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రజాస్వామ్యం లో ఫోర్త్ఎస్టేట్ అయిన మీడియా పట్ల ప్రజలలో నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి చర్యలను బిఆర్ఎస్ పార్టీశ్రేణులు గాని, తెలంగాణ సమాజం గాని చూస్తూ ఊరుకుండదని హెచ్చరించారు. మరోసారి నిరాధారమైన వార్తలు ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎంపీటీసీ చీకూరి రాజారావు, సీతారాంపురం మాజీసర్పంచ్ అద్దంకి సైదేశ్వర్రావు, గ్రామపార్టీ అధ్యక్షులు హుస్సేన్ మియా, మండలయూత్ అధ్యక్షులు వీరమళ్ళ సుందరయ్య, వీరబాబు, ఉపేందర్, వెంకటేశ్వర్లు , ఆనంద్ ఉన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా



*యాదగిరిగుట్ట జూన్ 29 ప్రభాత వార్త*

యాదగిరిగుట్ట శ్రీలక్షీ ౖ నరసింహ స్వామి వారిని ఆదివారం కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ సెక్రటరీ యోగితా రాణా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమెను ఆలయం మర్యాదలకు స్వాగతం పలికారు. స్వయంభుల దర్శనం తర్వాత అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా డీఈఓ దోర్భల భాస్కర శర్మ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ

*మాడుగులపల్లి, జూన్ 29ప్రభాతవార్త*

మండలంలోని,కల్వలపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, చింతకాయల సతీష్, చిట్యాల యల్లయ్య, కేసాని ప్రభాకర్ రావు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని, బిఆర్ఎస్ పదేండ్లు రాష్ట్రన్ని పరిపాలించి, పేదలకు ఇండ్లు ఇస్తానని, ఇండ్లు ఇవ్వలేదని, యాదవులకు గోర్లు ఇస్తానని ఇవ్వలేదని, దళితులకు దళిత బంధు ఇవ్వలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, కేవలం భూస్వాములైన, కొన్ని వందల ఎకరాల భూములున్న రైతులకు మాత్రమే రైతు బంధు ద్వారా ప్రభుత్వ దనాన్ని బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని, తెలంగాణ రాకముందు, జేబులో చిల్లిగవ్వ లేనినాయకులు,రబ్బరు చెప్పులకు తాకతు లేని వారు,పదేండ్ల లో కార్లలో



తిరిగేంతగా దోచుకుని, ఈ రోజు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని మాట్లాడారు కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులున్నారు.

## దోపిడీని అరికట్టాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ కి వినతి

*మిర్యాలగూడ. జూన్ 29 ప్రభాతవార్త*

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ కి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని కోరుతూ బీసీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ విద్యార్థికి సైతం వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్కూలు ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము, షూస్, బెల్టు, టై అధిక ధరలకు



విక్రయిస్తున్నారని పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్,రాజు,సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోములు సేవలు చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు.

*మిర్యాలగూడ. జూన్ 29 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ చెందిన సీనియర్ కా ర్మిక నాయకులు ఉబ్బ పల్లి సోములు సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఆదివారం ఆయన మాజీ మున్సి పల్ చైర్మన్ తిరునగరు నగర్ భార్గవ్ తో కలిసి సోములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సీనియర్ నాయకులుగా, తనకున్న అపారమైన అనుభవం పరిచయాలతో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, వ్యక్తి గతంగా తనకు మంచి మిత్రుడైన సోములు ఆశయసాధనకు అందరు కృషి చేయాలన్నారు. దళిత సంఘాలు, నాయకుల్లో ఎంతో పట్టున్న నాయకత్వ పార్టీ పటిమ గల ఆయన చేసిన




సేవలు అద్వితీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్న భీమోజు నాగార్జున చారి, ఏండి మగ్దుంపాషా, మట్టపల్లి సైదయ్య యాదవ్, దైద సోంసుందర్, చందు యాదవ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, దైద వెంకటేష్ పివికె ప్రసాద్, రవీందర్ నాయక్, సుబ్బారావు , కృష్ణ,శ్రీను, లింగరాజు, రాము, ఉబ్బ పల్లి మధుసూదన్ రావు, అశోక్. గంగుల బిక్షం యాదవ్ తదితరులున్నారు.

## చట్టాల అమలు నిలుపుకై ఐక్యంగా పోరాడుదాం

*త్రిపురారం .ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేయాలని, అందరికీ రెండు లక్షల రుణమాఫీ తో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ నల్ల చట్టాల అమలు నిలుపుదలకై ఐక్యంగా పోరాడుద మని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతు సంఘం రెండవ మహాసభలలో ఆయన మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ అమలు చేయడంతో పాటు, అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందజేయడంతో పాటు, రైతులకు అవసరమైన ఎరువులను,విత్తనాలను అందజేయాలన్నారు. రైతుల




సమస్యలపై సంఘం నిరంతరంగా పోరాడుతుందన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, .ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, వీరారెడ్డి, వెంకటయ్య, రాములు, రామ్మూర్తి, కోటయ్య తదితరులున్నారు

## అక్రమంగా కోడెదూడలను తరలిస్తున్న వాహనం పై కేసు నమోదు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

అక్రమంగా కోడె దూడలను తరలిస్తున్న డీసీఎం వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కైగూ రి నరేష్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కోదాడ నుండి కర్నూలుకు కోడెదూడలను తరలిస్తున్న వాహనాన్ని గుర్తించిన సిబ్బంది వాటిని పరిశీలించగా కర్నూలుకు చెందిన కోడెల గోకారి, లద్దగిరి రాములు, గొల్ల మల్లికార్జున్ సూర్యాపేట జిల్లా కోదాడ సంతలో వాటిని కొని మిని గూడ్స్ డిసిఎం వాహనంలో కర్నూలుకు తరలిస్తుండగా వాటి ని గుర్తించిన పోలీసు సిబ్బంది 18 కోడెలను క్రూరంగా తాళ్లతో కట్టేసి ఎలాంటి ఆహారం, నీరు అందించకుండా ఉండటానికి గమనించిన పోలీసులు వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి, కోడెదూడలను గోశా లకు తరలించినట్లు ఆయనతెలిపారు.




## మిర్యాలగూడ వార్త

## మీడియా సంస్థ పై దాడి చేసిన వారిని శిక్షించాలని డీ ఎస్పీ కి వినతి

*మిర్యాలగూడ. జూన్ 29 ప్రభాతవార్త*



మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన వారిని శిక్షి ంచాలని మిర్యాలగూడ జర్నలిస్టు ప్రతినిధులు కోరారు. బీ ఆర్ ఎస్ సానుభూతి పరుల దాడిని ఖండిస్తూ ఆదివారం నల్ల బ్యాడ్జిలు ధరించి గాంధీ విగ్రహం నుంచి డి.ఎస్.పి కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం డిఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగంపై నాయకులు పాలకులు, దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచే జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షి ంచి భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు ఖాజా హమీదొద్దీన్, ఎండి అయూబ్, వెంకన్న, మహేష్, ఎండి అస్లాం, సైదులు, జయరాజు, అరుణ్, నాగరాజు, ప్రసాద్, నక్క శ్రీను, నాగేందర్, ప్రసాద్, సైదులు, నరసింహ, రవి, ఉమర్, రఫీ ఖాన్, నాగచారి, శివ, సతీష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. . స్వేచ్ఛమృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షి ంచాలి టీవీ యాంకర్, జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతి కి కారకులను కఠినంగా శిక్షి ంచాలని మిర్యాలగూడ జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద స్వేచ్ఛ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## వైద్యుల నిరక్ష్యంతోనే మూడు నెలల బాలుడు మృతి

### హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన

*సూర్యాపేట. జూన్ 29 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్లో ప్రైమ్ చిన్నపిల్లల హాస్పిటల్ లో వైద్యుల నిరక్ష ్యంతోనే మూడు నెలల బాలుడు మృతి చెందాడని ఆరోపిస్తు హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన చేపట్టారు తుంగతుర్తి మండలం గుడి తండా కు చెందిన జాటో జలంధర్ మనిషా దంపతుల కు మొదటి సంతానం కలగగా నాలుగు రోజుల క్రితం బాలుడికి జ్వరం రావడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లల ఆస్పత్రికి తీసుకుని వైద్యం చేయించగా మొదటి రెండు రోజులు మంచిగనే ఉన్నదని తెలుపగా రెండు రోజుల నుంచి ఆరోగ్యం క్షీ ణిస్తుందని తెలిపిన వైద్యులు పట్టించుకోకుండా తీరా ఆరోగ్య విషమించడంతో ఖమ్మం తీసుకెళ్లాలని లేదా హైదరాబాద్ తీసుకెళ్లాలని చెప్పారని తీరా ఖమ్మం తీసుకెళ్లాక ఆదివారం బాలుడు అప్పటికే మృతి చెందాడని తెలిపారని వైద్యులు తెలిపారని పూర్తిగా ప్రైమ్ పిల్లల హాస్పిటల్ నిరక్ష ్యం తోటే తమ బాలుడు మృతి చెందాడని హాస్పటల్లో సరైన వసతులు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు హాస్పిటల్ ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు హాస్పిటల్ ఎదుట బంధువుల రోధనలతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



# రాజీవ్ యువ వికాసం పథకం కోసం యువత ఎదురుచూపులు

**మండలంలోరాజీవ్ యువ వికాసం పథకానికి చేసుకున్న దరఖాస్తులు 1,354 , మంజూరైన యూనిట్లు 373**

*నేరేడుచర్ల, జూన్ 28 : ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం అమలు కోసం నిరుద్యోగయువతఎదురుచూస్తున్నారు, ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకునే మార్గదర్శకాలు ప్రకటించగ యువతి యువకులు దరఖాస్తులు సమర్పించారు, ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మంజూరు పత్రాలు అందజేస్తారని నిరుద్యోగులు భావించగా ప్రభుత్వం దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని వాయిదా వేసి ఇప్పటివరకు ఎప్పటినుండి ఈ పథకం అమలు చేస్తారని యువతి యువకులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు, ఎస్ సి, ఎస్ టి, బీసీ, ఈబీసీ, మైనార్టీ నిరుద్యోగులకు కార్పొరేషన్ ద్వారా ఉపాధి కల్పించడమే ఈ పథకంలక్ష్యం. ఈ పథకం ద్వారా 50వేల రూపాయలనుండి4 లక్షల రూపాయల వరకు వివిధ రుణాలను సబ్సిడీ ద్వారా ఇచ్చేందుకు నిర్ణయించారు. 50వేల రూపాయల లోపు బ్యాంకు లింకేజీ లేకుండా పూర్తి సబ్సిడీతో, రూ. 1 లక్ష రూపాయలనుండి 4లక్షల రూపాయల వరకు ఇచ్చే రుణాలకు బ్యాంకు లింకేజీతో ఇవ్వడానికి మార్గదర్శకాలు రూపొందించారు, ఈ పథకానికి నేరేడుచర్ల మండలంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో దరఖాస్తు న్నారు.

ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అప్లికే షన్లను ఎంపీడీవో కార్యలయంలో అందజేయగ దరఖాస్తులను పరిశీలించిన అధికారులు మండలంలోని చిల్లేపల్లి కెనరాబ్యాంకు, దిర్శించర్లలోని ఎస్ బి ఐ, నేరేడుచర్లలోని యూనియన్ బ్యాంకు, గ్రామీణ వికాస్ బ్యాంకుల వారీగా విభజించి లబ్ధిదారుల సిబిల్ స్కోర్ పరిశీలించారు,నేరేడుచర్ల మండలానికి మొత్తం 373 యూనిట్లు మంజూరు కాగా నిరుద్యోగయువత నుండి 1354 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో బీసీ కార్పొరేషన్ కు 100 యూనిట్లకు గాను 657 దరఖాస్తులు, ఎస్ సి 177 యూనిట్లకు గాను 521 దరఖాస్తులు, ఎస్ టి 49 యూనిట్లకు గాను 64 దరఖాస్తులు, ఈడబ్ల్యూఎస్ 36 యూనిట్లకు గాను 38 దరఖాస్తులు, ముస్లీం మైనార్టీ 7 యూనిట్లకు గాను 40 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనార్టీ నాలుగు యూనిట్లకు గాను 4 దరఖాస్తులు చేసుకున్నారు.సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా రాజకీయాలకి అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు,

అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ దాదాపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజు మంజూరు పత్రాలు అందుతాయని లబ్ధిదారులు భావించగా ప్రభుత్వం దరఖాస్తుదారులు ఊహించని విధంగా మంజూరు పత్రాల పంపిణీ వాయిదా వేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు నిరాశకు గురయ్యారు, ప్రభుత్వం త్వరితగతిన రాజీవ్ వికాస్ పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి నిధులు మంజూరు చేసి అమలు చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు

# సర్దార్ పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

*గరిడేపల్లి,జూన్ 29, ప్రభాతవార్త :*



తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని సీఐ చరమంద రాజు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగీర్దార్ ఆగడాలను సహించలేక కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించ వచ్చని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు.చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు.కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని తెలిపారు. దేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు.యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ , బత్తిని ధర్మయ్య , చామకూరి గురుస్వామి , నేలపట్ల వెంకటేశ్వర్లు , అనంతు చంద్రయ్య చామకూరి అంజి, అనంతు వీరబాబు , మండవ సైదులు, వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి, ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం,బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

*గరిడేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులకు అందని ద్రాక్షగానే మారిందని సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. ఆదివారం అబ్బిరెడ్డి గూడెంలో వ్యవసాయ కార్మికుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలే తప్ప ఫలాలు మాత్రం అందడం లేదన్నారు. మండలానికి ఒక గ్రామం దత్తత పేరుతో తీసుకొని ఒక్క శాతం కూడా అమలు చేయటం లేదని ఆరోపించారు. అర్హుల జాబితా పేరుతో హడావుడి చేసి అటకెక్కించిందన్నారు. భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిందని 17 నెలలు అవుతున్న ఊసే లేదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ, వ్యవసాయ కార్మికులను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టు బలహీనంగా ఉండటం వల్ల పాలక పార్టీలు తమ ఇష్టానుసారం చేస్తున్నాయన్నారు.పార్లమెంట్ ,అసెంబ్లీ లలో కార్మికులు రైతుల విషయాలపై చర్చించే ప్రజాప్రతినిధులు కరువయారని,కమ్యూనిస్టు బలంగా ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిలకర పెంటయ్య,పందిరి వీరారెడ్డి, రేవూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రవి వైద్య చికిత్స కు కాంగ్రెస్ పార్టీ చేయూత



*నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్య కారణాలతోబ్రేన్ డెడ్ ఐన వేముల రవి కి మండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య చికిత్స కోసం 40 వేల రూపాయల నగదు తో పాటు 50 కిలోల బియ్యాన్ని ఆదివారంఅందజేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు జితేందర్ రెడ్డి. రణపంగ నాగయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాద్రి ,కొణతం రాం రెడ్డి ,మాల్యాద్రి. చింతమల్ల సైదుల. మచ్చ శ్రీను,రామావత్ పాండు, గుంటూరు శ్రీను,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు




## కార్మిక దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 29, ప్రభాత వార్త*

:కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసం హరణ కోసం జూలై 9 న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంద ని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యు లు దుగ్గి బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ లు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ పట్టణ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కొప్పుల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ కేంద్రం లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిస్తూ ప్రైవే టు రంగం చేతుల్లో పెట్టి ఉద్యోగ, కార్మి క వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రూపొందించిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యో గులు, రైతులు, ప్రజాసంఘాల నాయ కులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తంగెళ్ల. వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, నెట్టే. వెంకటేశ్వర్లు పిన్నపురెడ్డి. వెంక టరెడ్డి షేక్. సైదా షేక్. ఖాసిం, మాదూ రి నరసింహచారి, సిద్దల వెంకటయ్య, ఆవుల. సైదులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 29, ప్రభాతవార్త :*

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్



మండలంలోని బూరుగడ్డ గ్రామ అధ్యక్షుడిగా యరగాని గురు స్వామిని, పట్టణంలోని14 వార్డు అధ్యక్షుడిగా బండి నాగే శ్వరరావు, 22వ వార్డు యూత్ అధ్యక్షుడిగా గొల్ల గోపు సందీప్ యాదవ్ ను, నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు పట్టణంలోని బీసీ భవన్ లో ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపించిన బీసీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. హుజూర్ నగ ర్ నియోజక వర్గంలోని అన్ని మండలాల కమిటీ ల నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షు లు బొడ్డు గోవిందరావు, ఉపాధ్య క్షులు చేపూరి నరసింహచారి, నాయకులు పండ్ల హుస్సేన్ గౌడ్, కడియా ల అశోక్, కాసర్ల సతీష్, ఎస్ కే అనీఫ్, కొత్తూరి బ్రహ్మాచా రి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కర్నే కృష్ణ, జ క్కుల వెంకటేశ్వర్లు, మేకల వీర బాబు, సురభి వాణి, లలిత సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా బిజెపి అభ్యర్థులదే విజయం





*రాజాపేట, జూన్ 29 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి అభ్యర్థులదే విజయమని ప్రతి కార్యకర్త, నాయకులు గడపగడపకు కేంద్ర ప్రభుత్వ మోడీ పథకాలను వివరించాలని జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజాపేట లోని వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా పార్టి తరపున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఆవాస్ యోజన , ఆయుష్మాన్ భవ ,పి.ఎం కిసాన్, రైతులకు సబ్సిడీ , ఒడ్లు కొనుగోలు గ్రామాల్లో చేస్తు న్నటువంటి కరువు పని , డంపింగ్ యార్డ్స్,స్మశాన వాటికలు గ్రామంలో ఉన్న సిసి రోడ్లు, విశ్వకర్మ, ముద్ర రుణాలు అన్ని రకాల సంక్షేమ పథకాలు గడపగడపకు వెళ్లి చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టాలని, పోటీ చేయబోయే అభ్యర్థులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని వారికి పార్టి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, ప్రధాన కార్యదర్శులు ఎర్రగోకుల వినోదు, మెండు భగవాన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పుట్టవీరయ్య,మాజీ ఉప సర్పంచ్లు బింగి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి, మాజీ పాలసొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగ రావు,శీలం పాపిరెడ్డి, గుజ్జ రామచెంద్రం, పాల ఛైర్మెన్ నీల రాజు,మండల ఉపాధ్యక్షులు బొంగోని నరసయ్య, శాపురం శ్రీశైలం, సాధనబోయిన శెంకర్,కుమ్మరి లక్ష్మన్,పెంట నాగరాజు, బోనాల కర్ణాకర్,గాదె సాయి, బూర్గు వెంకట్, రవికుమార్ గౌడ్,ఇంజ విగ్నేష్, గణేష్ నాయక్, బీమనపల్లి రమేష్, ముత్యం రాజు, గణేష్ ముదిరాజు, మార్క శివ, గవ్వల అనిల్ కుమార్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. నమిలపాల సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు బిజెపి కైవసం చేసుకోవడంతో వారిని శాల్వాతో సత్కరించి అభినందించారు.

## చల్లూరు పాల సొసైటీ చైర్మన్ ఎన్నిక



*రాజాపేట, జూన్ 29 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లురు పాల ఉత్పత్తుల దారుల సహకార సంఘం అధ్యక్షుడు ఉచ్చేంతల. భూపాల్ అధ్యక్షతన, సభ్యుల ఆద్వర్యం లో ఆదివారం జరిగిన సమావేశంలో చల్లురు పాల ఉత్పత్తుల దారుల పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికల్లో ఎన్నికల అధికారి మీస బాలమల్లయ్య సమక్షంలో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గుంటి శ్రీరాములును ఎన్నుకున్నారు. ఈ సందర్బం లో నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి పాటుపడుతనన్నారు. ఈ కార్యక్రమము లో తాజా ఛైర్మెన్ ఉచెంతల భూపాల్,, ఉచేంతల, రామాకిష్టు,, కర్ణకార్, పదీర్, ఆగయ గణేష్, సెక్రటరీ గునుకుల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విరాళం

*రాజాపేట, జూన్ 29 ప్రభాతవార్త*



రాజపేటకు చెందిన మంచాల సత్యనారాయణ మేఘమాల దంపతులు వారి కుటుంబ సభ్యులు యాదగిరిగుట్టలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్న సత్ర సంఘానికి 1,01, 201 రూ. లు. అన్నప్రసాద విరాళం ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా సత్రం నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చండేశ్వర్, ఉపాధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాసులు, బేజుగం శివకుమార్, కార్యదర్శి ఉప్పల రమేష్ లకు నగదును అందజేశారు. మంచాల సత్యనారాయణ మేఘమాల దంపతులకు సన్మానం చేసి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి దర్శనం చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మంచాల శ్రీనివాస్ సంధ్యారాణి,శ్రీధర్ సంగీత, కొత్తూరు నాగరాజ్యం జయ శ్రీ, పారేపల్లి శ్రీనివాస్ శ్రీలత వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. లోటస్ టెంపుల్ లో శ్రీ వాసవి అమ్మవారికి వడి బియ్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. అక్షయ అన్నదాతకు వాసవి సత్రం తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## బేగంపేట పాల సొసైటీ చైర్మన్ లు బిఆర్ఎస్ కైవసం

*రాజాపేట, జూన్ 29 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బేగంపేటలోని రెండు పాల సొసైటీ చైర్మన్ లలో ఇద్దరు బిఆర్ పార్టీ కార్యకర్తలు నీల బిక్షపతి, బొమ్మగాని రామస్వామి పాల సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బేగంపేటలో బేగంపేట పాల సొసైటీలో మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ ఎన్నికల అధికారి సమక్షంలో రెండవసారి బొమ్మ గాని రామస్వామి పాల సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కొత్త డైరెక్టర్లుగా బైరా బిక్షపతి మూల లింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బేగంపేట రెండవ పాల సొసైటీ హనుమాన్ వాడలో పాల చైర్మన్గా నీళ బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన డైరెక్టర్లుగా చిన్నం బాలస్వామి గుర్రం కిష్టయ్య కూతురు నరసింహులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.... నర్సాపురం లో.... నర్సాపురం పాలసొసైటీ చైర్మన్ గా నీల నర్సింలు ఎన్నికయ్యారు. డైరెక్టర్లు ఎమ్మ శ్రీనివాస్, రామిడి బాపిరెడ్డి, యలమల సంజీవరెడ్డి,లింగాల పోశయ్య,గద్దశేఖర్, పేరాల వెంకటేష్, ఎమ్మ ఎల్లయ్య, దుబ్బాసి అంబేద్కర్,పంజాల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్ సర్వీస్ కు స్వాగతం



*రాజపేట జూన్ 29 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామం లో ఆదివారం యాదగిరిగుట్ట నుండి నిజామాబాదు బస్సు సౌకర్యం రఘునాథపురం మీదుగా వెళ్లడానికి ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి రఘునాథ పుర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## వరుణుడి రాకతో రైతుల్లో చిగురించిన ఆశలు

*తరిగొప్పుల, జూన్ 29 ప్రభాతవార్త :*

వర్షం కురవడం వలన రైతుల ఆశలు చిగురించాయి. గత కొద్ది రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందారు,ఆదివారం ప్రారంభం ఐన వర్షంతో సాగు పనులు మళ్లీ ప్రారంభించే అవకాశం వచ్చింది. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా.. సకాలంలో వర్షం కురువకపోవడంతో వరుణదేవుడు ఎప్పుడు కరుణిస్తాడోనని రైతులు నిత్యం ఆకాశం వైపు చూశారు. వర్షాలు కురవాలని పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆటలు, చిన్నారులు కప్పతల్లి ఆటలు ఆడారు. చిన్నారులు, మహిళల ప్రయత్నాలు ఫలించాయి. ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం అంకుశపురం, పోతారం తదితర గ్రామల్లో ఓ మోస్తారు వర్షం కురవడంతో రైతులు సంతోషపడ్డారు.

## యాదగిరి గుట్ట వార్త



## తుర్కపల్లి పాల సంఘం చైర్మన్ గా బోయిని కుమార్



*తుర్కపల్లి, జూన్ 29 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని పాల సంఘం చైర్మన్ గా బోయిని కుమార్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బోయిని మల్లేష్, బోయిని శ్రీహర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా ముందుండి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ముత్రాజ్పల్లి చంద్రం, బోయిని బాలయ్య, బోయిని రాములు, బోయిని కృష్ణ, బోయిని సత్తయ్య, బోయిని నరసయ్య, జివిలికపల్లి శ్రీను, అరిగే మైపాల్, సోమల కరుణాకర్, పసుల కనకరాజు, బోయిని కైలాసం, సోమల సతీష్ పాల్గొన్నారుగంధ మల్ల పాల సంఘం చైర్మన్ గా బొత్త రాములు ఎన్నిక....... తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పాల సంఘం చైర్మన్ గా బొత్త రాములు ను 11వసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

దయ్యం బండ తండ పాల సంఘం చైర్మన్ గా మహేందర్ నాయక్ ఎన్నితుర్కపల్లి మండలం దయ్యం బండ తండా గ్రామ పాల సంఘం చైర్మన్ గా రెండవసారి వాంకుడోత్ మహేందర్ నాయక్ ను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా సుధాకర్, నరేందర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితా శ్రీనివాస్, మాజీ చైర్మన్ రాము నాయక్, మహేందర్, లక్ష ్మణ్, లచ్చిరాం, నవీన్ ,లక్ష ్మణ్ ,బిచ్చు, శ్రీనివాస్, రమేష్, పాల్గొన్నారు

## పాముకుంటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



*రాజాపేట జూన్ 29 ప్రభాతవార్త*

రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో 2008 2009 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబ స్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. విద్యాభివృద్ధులు నేర్పిన గురువులు. సత్యనారాయణ, రమేష్ సైమల, శశిరేఖ, శ్రీనివాస్,జానయ్య పెంట రమేష్, కేశవులు పుష్పలత,ప్రకాశం,ఘన స్వాగతం పలికి వేదికపై శాలువా,పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. చదువు కున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని ఆనందంగా గడిపారు.

## వానదేవుడి కరుణకోసం పూజలు

*నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :*

వానదేవుడా కరుణించు అంటూ నర్మెట మండ లంలోని గండిరామారంలో ఆదివారం మహిళలు, చిన్నలు, పెద్దలు బిందెలతో గ్రామదేవతలకు నీళ్ల పోశారు. ముందుగా రుతు పవనాలు రావడంతో రైతులు ఆనందంతో విత్తనాలు కొనుగోలుచేసి పత్తివిత్తనాలు నాటారు. కానీ వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# కేటీఆర్ పై మహాన్యూస్ ఛానల్ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

*తుంగతుర్తి . జూన్ 29. ప్రభాతవామ్తహాన్యూస్ ఛానల్ లో*



మాజీ ముఖ్యమంత్రి కెసి ఆర్.కేటీఆర్ పై వ్యక్తిగతంగా తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది బి.ఆర్.ఎస్ వ్యతిరేకులు చేస్తున్న కుట్రలకు మద్దతు పలుకుతూ మహాన్యూస్ కెసిఆర్ ,కేటీఆర్. ల ను బదనామ్ చేయడానికి అసత్య ప్రచారం చేస్తుందని అన్నారు. ఇలాంటి చర్యలను ఖండిస్తూ నిరసన తెలియ చేస్తున్న మా బి ఆర్ ఎస్ వి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తుందని. పోలీస్ రాజ్యాన్ని తలపిస్తుందని అన్నారు.నియో

జకవర్గస్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ప్రవర్తన అలాగే ఉందని గత ప్రభుత్వం లో అభివృద్ధి కార్యక్రమాలకు వేసిన శిలాఫలకాలను పగులకొడుతున్నారని అన్నారు.అలాంటిచర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని కెసిఆర్ పాలనలో కిశోర్ అన్న హయాంలో గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగలేదని అన్నారు. ఇకనైనా పాలక పక్ష ప్రజాప్రతినిధులు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు.. ఇక ముందు ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరిగిన కిశోర్ అన్న నాయకత్వం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆందోళన చేస్తుందని అన్నారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో పోలీసులు అనుమతి లేకుండా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేస్తూ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులను. మహిళా నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే బే షరతుగా విడుదల చేయాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ నాయకులు గోపగాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## వైద్యుల నిరక్ష్యంతోనే మూడు నెలల బాలుడు మృతి

### హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన

*సూర్యాపేట. జూన్ 29 ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్లో ప్రైమ్ చిన్నపిల్లల హాస్పిటల్ లో వైద్యుల నిరక్ష ్యంతోనే మూడు నెలల బాలుడు మృతి చెందాడని ఆరోపిస్తు హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన చేపట్టారు తుంగతుర్తి మండలం గుడి తండా కు చెందిన జాటో జలంధర్ మనిషా దంపతుల కు మొదటి సంతానం కలగగా నాలుగు రోజుల క్రితం బాలుడికి జ్వరం రావడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లల ఆస్పత్రికి తీసుకుని వైద్యం చేయించగా మొదటి రెండు రోజులు మంచిగనే ఉన్నదని తెలుపగా రెండు రోజుల నుంచి ఆరోగ్యం క్షీ ణిస్తుందని తెలిపిన వైద్యులు పట్టించుకోకుండా తీరా ఆరోగ్య విషమించడంతో ఖమ్మం తీసుకెళ్లాలని లేదా హైదరాబాద్ తీసుకెళ్లాలని చెప్పారని తీరా ఖమ్మం తీసుకెళ్లాక ఆదివారం బాలుడు అప్పటికే మృతి చెందాడని తెలిపారని వైద్యులు తెలిపారని పూర్తిగా ప్రైమ్ పిల్లల హాస్పిటల్ నిరక్ష ్యం తోటే తమ బాలుడు మృతి చెందాడని హాస్పటల్లో సరైన వసతులు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు హాస్పిటల్ ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు హాస్పిటల్ ఎదుట బంధువుల రోధనలతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు

# మీడియా స్వేచ్ఛను హరిస్తున్న రాజకీయ పార్టీలు

## సూర్యాపేట జర్నలిస్ట్ జేపీసీ నాయకులు

*.సూర్యాపేట టౌన్, జూన్ 29, ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన, జర్నలిస్టులను మీడియా సంస్థలను టార్గెట్ చేస్తూ, నిజాలను రాయొద్దంటూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ను ఉటంకిస్తూ న్యూస్ ను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ పై దాడి చేయడం అనేది హేయమైన, నీతి మాలిన, అహకారపురిత చర్య అని జర్నలిస్ట్ జేఏసీ నాయకులు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతు ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నాలుగు దిక్కులను నార్త్ ఈస్ట్ వెస్ట్ సౌత్ కలుపుకొని ప్రజలకు, ప్రభుత్వలకు వారధిగా జర్నలిస్టులు, యాజమాన్యం నిక్కచ్చిగా పనిచేస్తున్నాయని, ఒకవేళ వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా వార్తలు ప్రచురిస్తే ప్రచురించిన, జర్నలిస్తులపైన వారి సంస్థలపై చర్యలు తీసుకోవచ్చని,అందుకోసం మన రాజ్యాంగంలో చట్టాలు ఉన్నాయని అందుకు విరుద్ధంగా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తే తెలుగు రాష్ట్రాలలోని జర్నలిస్టులు, వారి యాజమాన్యం ఊరుకోరని, తగిన మూల్యం చెల్లిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల క్షేమం కోసం,దాడి చేసిన వారిని ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి విశ్వక్షపాతంగా వెంటనే శిక్షి ంచే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని(చట్టాలు )తేవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ స్టేట్ గా ప్రభుత్వానికి ప్రజలకి మధ్య క్రియాశీలకమైన పాత్రను పోషిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో జర్నలిస్టు పాత్ర మరువలేనిదని అలాంటి జర్నలిస్టుల ఉద్యమ నేపథ్యాన్ని ఉద్యమా పార్టీగా చెప్పుకొనే కొందరు నాయకుల ముసుగులో రౌడీయిజంతో విస్మరించే విధంగా అక్కసు ఎళ్లగక్కి మీడియా సంస్థలను, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే జర్నలిస్ట్ జేఏసీ యూనియన్లకు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంటు కృష్ణ, దేవరశెట్టి వేణుమాధవ్ ఐతగాని రాంబాబు గౌడ్, గుణగంటి సురేష్ గౌడ్, తల్లాడ చందన్ బుక్క రాంబాబు, శ్రీనివాస్ నాయుడు, మోత్కూరి మధు , తండు వెంకటేష్ గౌడ్,ఎరుకల సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, వేల్పుల ప్రవీణ్ కుమార్, నందిపాటి సైదులు, మహా న్యూస్ సురేందర్, దుర్గం బాలు, రాచకొండ రామచంద్ర రాజు, అహ్మద్ పాషా, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత



*సూర్యాపేట ,టౌన్, జూన్ 29, ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యతని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ ముప్పారపు నరేందర్, బిజెపి నాయకులు సలిగంటి వీరేంద్ర లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్, దశరథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి, ఇంటింటికి తిరిగి గుడ్డ సంచులు పంపిణీ చేశారు. భావితరాలకు మంచి వాతావరణం అందించటంతో పాటు ప్రస్తుత వాతావరణం కాలుష్యం నివారణతో పాటు,వర్షాలు పడి పాడిపంటలతో సమాజాభివృద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. ప్రతి మనిషి సుమారు 7 నుంచి 8 మొక్కలు నాటితే వారికి జీవితాంతం సరిపోయే ప్రాణవాయువు లభిస్తుందన్నారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్ వి వి ప్రసాద్ సహకారంతో ప్రధాన కార్యదర్శి కొరిపల్లి సురేష్ కుమార్ ఉషారాణి దంపతులు గుడ్డ సంచులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో రామచందర్ రావు, తిరుమల నగర్ అధ్యక్షుడు బండి పాపిరెడ్డి, రాము యాదవ్, జలేందర్, మల్లయ్య, యాదయ్య, వెంకటరెడ్డి, గోపిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బిక్షం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శంకర్, రాజశేఖర్, గ్రీన్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొలిశెట్టి మధు, కోశాధికారి ఉప్పల శ్రవణ్, మిర్యాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, కొక్కుల సంపత్, రావిరాల సురేందర్, గుండా కిరణ్, అనంతుల సువర్ణ లక్ష్మీ ్మ, ముప్పారపు విజయలక్షీ ్మ, డా. శిరీష, కాలనీ

# పి. సి. మెహలోనోబిస్ 132వ జయంతి

## 19వ జాతీయ అర్థ గణాంక దినోత్సవ వేడుకలు

### ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. కిషన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్,..

*సూర్యాపేట జూన్ 29 ప్రభాతవార్త:*

కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పి. సి. మెహలోనోబిస్ గారి 132వ జయంతి సందర్భంగా 19వ జాతీయ అర్థ గణాంక దినోత్సవ వేడుకలు ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. కిషన్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్, ఐ. ఏ.ఎస్., పాల్గొని మెహలోనిబిస్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళి అర్పించి, ఇట్టి కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ పి. సి. మెహలనోబిస్ గారు అనువర్తిత గణాంకశాస్త్రవేత్త అని, భారత ప్రణాళిక పథానికి నిర్దేశకుడిగా మరియు భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్లో సభ్యుడగా పానిచేశారని ఆదేవిదంగా గణాంక ఆధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్షేత్రస్తాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ఎప్పటికపుడు నూతన సాంకేతిక పద్దతు లను నేర్చుకుంటూ, వేగంగా సమాచారాన్ని ఉన్నత అధికారులకు అంధించాలని, మండల స్థాయిలో సామాజిక, ఆర్థిక అంశాలపై విశ్లేషణ చేయాలని, భవిష్యత్ ప్రణాళికలు తయారుచేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి రామచంద్ర రావు, డివిజన్ పంచాయత్ అధికారి నారాయణ రెడ్డి గణాంక అధికారి పి. రమేష్, రిటైర్డ్ సి. పి.వో ఎస్.సి.ఎస్.రాజు, ఉపగణాంక అధికారులు రాజేష్, కోటేశ్వర రావు, రామారావు, లోక్య, విజయ కుమార్, గివిబివ్పీ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, రిటైర్డ్ ఎస్.వో సీతారాములు, మరియు మండల ప్రణాళిక !! గణాంక అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాల సంఘాలపై కాషాయ పట్టు

## గుండాల మండలంలో బీజేపీ విజయోత్సవాలు

*గుండాల, మండలం, జూన్ 29 ప్రభాతవార్త:*

గుండాల మండలంలో పాల సంఘాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన దూకుడు కొనసాగిస్తోంది. ఇటీవల జరిగిన పాల సంఘాల ఎన్నికల్లో అంబాల గ్రామంలో లోడే వెంకన్న, కొమ్మాయిపల్లి గ్రామంలో కొండబోయిన మహేందర్ లు పాల సంఘాల చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విజయంతో స్థానిక బీజేపీ శిబిరాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాల సంఘం చైర్మన్ లను బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది బీజేపీకి మొదటి అడుగు మాత్రమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మనదే" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి,గుండాల మండల



ఇన్‌చార్జ్ గుజ్జ సోమ నరసయ్య గుప్తా, జిల్లా కౌన్సిల్ మెంబర్ చేడనాగయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, జనరల్ సెక్రటరీ తోటకూరి శ్రీకాంత్, కార్యదర్శులు జోగు మల్లేష్, కుక్కల కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నర్రముల బాలకృష్ణ, అంబాల శక్తి కేంద్రం ఇంచార్జ్ కిషోర్, బూత్ అధ్యక్షులు బల్దే వెంకన్న, తాండ్ర యాదగిరి, మచ్చ గిరి, కందాల రవీందర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు జోగు దుర్గాప్రసాద్ తదిత రులుపాల్గొన్నారు..ముఖ్యంగా గ్రామ స్థాయిలో బీజేపీ ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ విజయం పునాదులుగా నిలుస్తుందని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




# సరళ మైసమ్మ ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి దంపతులు

*చౌటుప్పల్, జూన్ 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిధిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ప్రత్యేక పూజల అనంతరం రాజగోపాల్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచనం అందించి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో అల్లాపురం గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల కోసం వినతిపత్రం

## బీర్ల ఐలయ్యను కలిసి కోరిన కార్మిక సంఘం నేతలు

*గుండాల , జూన్ 29 భాతవార్త:*

అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుండాల మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఉద్యమబాట పట్టింది. మండల కార్మిక సంఘం అధ్యక్షుడు ఇటుకల పరశురాములు నేతృత్వంలో బృందం, తెలంగాణ ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని, సమస్యలపై వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా కార్మిక సంఘం తరఫున పలువురు నేతలు ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టి తీసుకుపోయారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘానికి నూతన భవనం నిర్మాణం కోసంగుండాల మండల కేంద్రంలో రెండు గుంటల స్థలం కేటాయించి, భవన నిర్మాణ నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రతినెల 1వ తారీఖున జీతాలు కార్మికుల ఖాతాల్లో జమ అయ్యేలా గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల చేయాలని, తక్షణమే జీవో 51ని రద్దు



చేసి, జీవో 60 ప్రకారం కనీస వేతనంగా రూ.25,500 చెల్లించాలనే మెల్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు సుధాగాని రామచంద్రయ్య, మారోజు నరసింహచారి, అనపర్తి గిరిబాబు, పందుల ఇందిర, ఎలికట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బృందం విన్నపాన్ని సమర్పించగా, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందిస్తూ – సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకుపోయి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# నిబద్ధతకు నిదర్శనం నేతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 29*



తెలంగాణ రాష్ట్ర మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు విశ్వసనీయత, సేవాభావం, అభివృద్ధిపై నిబద్ధత అనే మూడింటికీ ప్రతిరూపమని అన్నారు నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఆదివారం ఆయన జన్మదిన వేడుకల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలో గౌరవ నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయననునార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆయనను ఘనంగా సన్మానించి నేటి తరం రాజీకయ నాయకులకు ఆయన మార్గదర్శి అని ,ఆదర్శం అని ఆయన్ను ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, ఔరవాణి మాజీ ఉప సర్పంచ్ జక్కిలి పరమేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్,ముప్పిడి శంకర్, మధగోని సతీష్,పులిజాల మహేష్, బొజ్జ శివ తదితరులు పాల్గొని నేతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లచ్చమ్మగూడెంకు డబుల్ రోడ్డు కోసం ఎమ్మెల్యేకు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 29 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం నారాయణపురం ఆర్‌అండ్‌బి రోడ్డు నుంచి లచ్చమ్మగూడెం గ్రామం వరకు డబుల్ రోడ్డు వేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మునుగోడు నుంచి అంతంపేటకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వెళ్తున్న సందర్భంగా లచ్చమ్మగూడెం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ మాట్లాడుతూ లచ్చమ్మగూడెం మీదుగా గట్టుప్పల్ వరకు, లచ్చమ్మగూడెం నుంచి శివన్నగూడెం వరకు డబుల్ రోడ్డు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అందుకు



అవసరమైన నిధులు మంజూరు చేసి రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కలి విక్రమ్, పగిళ్ల శేఖర్, పడుసగోని నరసింహా, గోశిక రాములు, శంకర్‌రెడ్డి, పాలకూరి కాషయ్య, జక్కలి సైదులు, పన్నూరి జగన్, సుదాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వీరమల్ల జంగయ్య, సిలువేరు శివ, యాదయ్య, గూదె మహేష్, పగిళ్ల నర్సింహా, గిరి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి షష్టి పూర్తి మరువలేని అనుభూతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 29*

ఆ పాత మధురాలను తలచుకుంటూ చిన్ననాటి మిత్రులతో అరవై సంవత్సరాల తరువాత కలుసుకుని స్నేహానికి షష్టి పూర్తి చేసుకున్నారు మాజి శాసన సభ్యులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు ఆయన మిత్రులు.ఆదివారం ఆయన తన హైస్కూల్ మిత్రులతో కలిసి గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో కలుసుకుని తమ స్నేహజ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆహ్వానంమేరకు 60 సంవత్సరాల తరువాత వేణుగోపాలస్వామి సన్నిధిలో మిత్రులం కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.స్నేహానికి షష్టిపూర్తి



చేసుకోవడం మరువలేని అనుభూతి అని,అదికూడా ఇంతటి ప్రశాంతమైన ఆలయ ప్రాంగణంలో చేసుకోవడం ఎంతో మంచి అనుభవమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.స్నేహానికి హద్దుల్లేవని, అది జాతి కులం మతం వంటి వాటి అతీతమైనది స్నేహమని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.

# రావుల లక్ష్మారెడ్డి మృతదేహానికి , గుడిదే సుబ్బయ్య లకు నివాళులు అర్పించిన సిపిఐ

*బోనకల్, ప్రభాతవార్త*

:బ్రాహ్మణపల్లి గ్రామంలో సుదీర్ఘ కాలం పోస్టు మాస్టర్ గా పనిచేసి శనివారం అనారాగ్యం తో మృతిచెందిన పోస్ట్ మాస్టర్ రావుల లక్ష్మారెడ్డి మృతదేహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల పాటు నిజాయితీగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డి బ్రాహ్మణపల్లి గ్రామంలోనే కాక మండలంలోని అధికారుల, ప్రజల మన్ననలు పొందారని ఆయన గుర్తుచేశారు



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ. జూన్ 29 ప్రభాతవార్త

జులై 9 న జరిగే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి. హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. ఆదివారం స్థానిక ఎఫ్సీఐ వద్ద సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల 26 చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతారని శ్రమకు తగ్గ వేతనం అందని, కార్మికుల సంక్షేమం కనుమరుగు అవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు పని దొరకకుండా పోతుందని.



దాని వల్ల వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడులను రద్దు చేయాలని. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున కార్మికులు తమ పనులను బంద్ చేసి సమ్మెలో పాల్గొని స్తంభింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు అంజన్ రావు. బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## రేపాకలో పోచమ్మ బోనాల జాతర

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామములో రెడ్డి కులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామదేవత అయిన పోచమ్మ తల్లి కి డప్పు చప్పులతో మహిళలు,యువకులు నృత్యాల కేరింతల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ పురవీధుల గుండ తిరుగుతూ వెళ్లి మహిళలు అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో తులతూగాలని, పిల్లాపాపలు చల్లగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి రైతులను ఆదుకోవాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు రొండ్ల రామలింగా రెడ్డి,కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వాడే లక్ష్మారెడ్డి,భూపతి రెడ్డి,కిష్టారెడ్డి,ముత్యంరెడ్డి,ఎల్లారెడ్డి,లింగారెడ్డి, రాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి, రాజిరెడ్డి తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 29

మండలంలోని గోపాలయపల్లి గ్రామంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దర్శనార్థం నార్కట్‌పల్లికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని,కోమటిరెడ్డి మోహన్ రెడ్డిని నార్కట్‌పల్లి వద్ద వివేర హోటల్‌లో విరామం తీసుకున్న సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉశయ్య వారిని మర్యాదపూర్వకంగా స్థానిక నాయకులతో కలిసి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, ఔరవాణి మాజీ ఉప





సర్పంచ్ జక్కిలి పరమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్ , ముప్పిడి శంకర్, పులిజాల మహేష్, బొజ్జ శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

జూన్ 29. ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:30 06 2025 సోమవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమ కొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, ఆయినవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమ లాపూర్, మరియు వరంగల్, హనుమ కొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 29

: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజు హనుమకొండ టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమశేఖర్ ప్రసంగిస్తూ రిటైర్మెంట్ల వలన అనేక పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని వెంటనే వాటిని భర్తీ చేయుటకు ఉపాధ్యాయులకు బదిలీలు ,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు .అలాగే , ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న కరువు బత్యాలను వెంటనే ప్రకటించాలని , పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు




చేయాలని, పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని ,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయుల పని వేళలు మార్చాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 క్రింద వేతనాలు చెల్లించాలని కోరారు. విద్యార్థులకు సరిపోను పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ వెంటనే సరఫరా చేయాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాజా రామ్, జ్యోతి ,జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మరియు సభ్యులు మోడల్ స్కూల్ బాధ్యులు అశోక్, పద్మలత మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా పుష్పలత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలుగా తీగల పుష్పలత ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం గ్రామ మాజీ ఎంపిటిసిగా పని చేసిన పుష్పలత ప్రజలకు చేసిన సేవలకు గుర్తించి పదవి కట్ట బెట్టారు.నర్సక్కపేట గ్రామానికి చెందిన ముత్యం భాగ్యలక్ష్మి మని ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో,రాజకీయాల్లో బీసీ లకు రాజ్యాంగబద్ధమైన హక్కులకోసం బీసీ మహిళలే కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షురాలు బాధ పోచవ్వ పాల్గొన్నారు.

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తండ బాట

రాయపర్తి ప్రభాత వార్త జూన్ 29

తండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ!!! వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలోతండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పలు బాధిత కుటుంబలు అయిన 1) బానోత్ దేశ్య 2) బానోత్ మంజుల 3) బానోత్ స్వాల్లి,4) గుగులోత్ ద్వాలి 5) గుగులోత్ పిక్లీ 6) బానోత్ లక్ష్య 7) మునవత్ భాస్కర్ 8) మునవత్ సోని 9) మునవత్ లలిత 10) మునవత్ కవిత 11) మునవత్ పూరి 12) గుగులోత్ కేవ్లా 13) మునవత్ బీకు కుటుంబ సభ్యులను పరామర్శించి, శీశిశి ఫౌండేషన్ఖి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన. శీశిశి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, శీశిశి ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు ..బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ యాదవ రెడ్డి, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, చందు లక్ష్మన్ ఐత జంపి, పిరని రాజు,స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ నారాయణ, హలవత్ రమేష్ మాజీ సర్పంచ్ మూడు రవీందర్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## కేయుసి రోడ్డు డబ్బాల సెంటర్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

జూన్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



: కెయుసి రోడ్డు డబ్బాల దగ్గర కిరాణా షాపులో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచి అమ్ముతున్న బింగి రాజేశ్వర్ ను హన్మకొండ పోలీసు వాళ్ళు రైడ్ చేసి సుమారు 33 వేల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకోవడం జరిగింది అని సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు ఎవరు అమ్మిన నిలువ ఉంచిన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పచ్చ శివకుమార్ తెలిపారు. ఇట్టి పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది రాజు, తిరువర్ధన్ లను సి ఐ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై పరశురాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

### టీపిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య

*మాడుగులపల్లి, జూన్ 29(ప్రభాత వార్త*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుపేదలకు వరంలా మారిందని, మండలంలోని ధర్మపురం, కన్నెకల్, గోపాలపురం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, నిరుద్యోగులకు 60వేల ఉద్యోగాలు, ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇండ్లు , సన్నబియ్యం, అన్నదాతలకు రైతు భరోసాను అందించారని, ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేకనే కేటీఆర్, హరీశ్ రావులు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు చూడలేక కాంగ్రెస్ పై ఎదో ఒక రకంగా బురద చల్లే ప్రయత్నం చేస్తుందని,పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో పేదవాడికి ఇండ్లు, ఒక్క రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితితో రాష్ట్రాన్ని కేసీఆర్ పరిపాలించారని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా రైతులందరికి ఏకకాలంలో రైతు భరోసా అందించి, మరోసారి రైతుల పేద ప్రజలకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నిరూపితమైందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సైదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, మాజీ ఎంపీటీసీ కొత్త దశరథ, గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల శేఖర్, రామంజి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కొండ భాస్కర్, కొండేటి శంకర్, హౌసింగ్ ఏఈ జ్యోతి, గ్రామ కార్యదర్శి హరికృష్ణ, నాగరమణి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గద్దల యాదయ్య, కొండేటి శంకర్, రేణుక, వీరబోయిన నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి

### నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు

*.సూర్యాపేట జూన్ 22 ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జి . జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం,సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు,నీళ్ల మంత్రి చదువురాక ప్రతిరోజు కెసిఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు అన్నీ మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి. అన్నారు కాళేశ్వరాన్ని కట్టి నీళ్లను ఇక్కడిదాకా తీసుకొచ్చిన కేసీఆర్ ను ఉత్తంకుమార్ రెడ్డికి సోయి లేకుండా మాట్లాడుతున్నాడు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయి రైతాంగం అప్పులపాలైతున్నారు, ఉత్తంకుమార్ రెడ్డి నీ మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు. ఏ రాష్ట్రం కూడా ఎన్ డి ఎస్ ఏ అనుమతుల కోసం ఎదురు చూడదు. రాజకీయ డ్రామాలు ఆపి వెంటనే కన్నే పల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్ల అందించాలి,మహా న్యూస్ పై దాడి చేసిరని ముసలి కన్నీరు కారుస్తున్నార,. మీడియా హౌస్ కాదు స్లాటర్ హౌస్ లు నడుపుతున్నారు,కేసీఆర్, కేటీఆర్ ను చంపాలనే, అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తున్నారు. నిజంగా మీ చేతులో ఆయుధాలతో దాడులు చేయాలనుకుంటే కేసీఆర్ అభిమానులు లక్షలాదిమంది చూస్తూ కూర్చోరు వాళ్ల చేతిలోని ఆయుధాలకు వాళ్లు కూడా పని చెప్తారు. నిన్న జరిగింది దాడి కాదు నిరసన మాత్రమే, కానీ మేము మొదలు పెట్టమని అనుకోకండి మా సహనానికి పరీక్ష పెట్టవద్దు.మీడియా ముసుగులో మీ ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడుతూ ఎవడు ఊరుకుంటారు రా,పథకం ప్రకారం ఏ దుర్మానానికి పూనుకుంటున్నారు ఒక సంవత్స రం కాలంనుంచి ఓపిక పడుతున్నాము. అని కెసిఆర్ ఆంధ్ర నుంచి తెలంగాణను విడదీశాడు అనే కోపంతోనే ఈ దాడులు జరుగుతున్నాయి దాడులు చేస్తే చూస్తూ ఎవరు ఊరుకోరు,సంవత్స ర కాలంగా మీ చెంచా గాళ్ల ప్రభుత్వాన్ని పాలిస్తున్నారు ఆ స్లాటర్ హౌసులను వదిలిపెట్టం అని పది విషయాలపై మాట్లాడారు. ఆయనతోపాటు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సౌరహోమం పారాయణములు అర్చనలు

*మేళ్లచెరువు జూన్ 29 ప్రభాతవార్త*






స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా సూర్యనమస్కారములు, సౌరహోమములు, సహస్ర నామ అర్చనలు, పారాయణములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచా ర్యుల ు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసి ాదాచార్యులు,చెటూరి వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెం కటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

*భువనగిరి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త :*



పట్టణ పరిధిలోని స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సుప్రభాత సేవతో ప్రారంభించి స్వామివారిని స్వర్ణ భరణాలతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయ మానంగా అలంకరించి, పట్టు పితాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్స వ మండపంలో స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్స వాన్ని వేదమంత్రాలతో మంగళ ధ్వనులమధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధనుల మధ్య ఘనంగా తిరువీధి ఉత్స వ సేవ అనంతరం దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్నప్రసాద వితరణలో భాగంగా ఐదువేల మంది భక్తులు స్వీకరించినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

## యువత మత్తు బాటను విడనాడాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 29*



యువత మత్తు బాటను విడనాడిన నాడే సమాజం అభివృద్ధి చెందడంతో పాటు దేశాభివృద్ధి కూడా జరుగుతుందని, ఎవరైనా ఆ బాటలో నడుస్తున్నారని తెలిసినా, నడిపించాలని చూసినా తమకు సమాచారం అందించాలని అన్నారు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నివారణకు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని గ్రామాలలో కూడా మత్తు పదార్థాలకు విరుద్ధంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నార్కెట్‌పల్లి టౌన్ పరిధిలో గంజా సేవిస్తున్నారని అనుమానం ఉన్న యువతను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, గంజా కిట్లతో టెస్టులు నిర్వహించారు.అనంతరం వారికి కౌన్సి లింగ్ ఇచ్చి, వారిని హెచ్చరించడం జరిగింది. అలాగే వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరూ కూడా కావాలని చెడు మార్గంలో నడవరు కానీ ఎవరి ప్రమేయంతో అయినా ఇటువంటి మార్గంలో నడిచిన వారు తిరిగి మామూలు జీవితం ప్రారంభించడానికి తగిన కౌన్సి లింగ్ ఇప్పించి వారిని సన్మార్గంలో నడపడానికి తాము సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు.తమ చుట్టూ ఉన్న వారెవరైనా చెడు మార్గంలో వెళుతున్నారన్న అనుమానం వచ్చినా వారిని సన్మార్గంలో నడిపేందుకు తమకు సమాచారం అందించి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూతరాజు రమేష్, కానిస్టేబుల్ శ్రీను, సురేష్, హరి ప్రసాద్, యాదగిరి, హక్షంగార్డు శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.